జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | గురువారం 2 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 69 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- రాష్ట్రపతి ఆమోదం తర్వాత గెజిట్ నోటిఫికేషన్
- అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- రేపు రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనున్న కేంద్రం
- ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న కేంద్రం



**అమరావతి**

ఆంధ్రుల కల అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధ హామీలో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5(2)కి సవరణ చేస్తూ కేంద్ర హోం శాఖ రూపొందించిన బిల్లును ఆ శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సుమారు 2 గంటలపాటు చర్చ తర్వాత అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు - మిగతా3లో



## తమిళనాడులో కుల, మత హింసలేవీ లేవు

- బీజేపీ రాష్ట్రాల్లోనే సమస్యలు: స్టాలిన్
- బీజేపీపై విమర్శలు గుప్పించిన స్టాలిన్
- బీజేపీ రాష్ట్రాల్లోలా తమిళనాడులో ఘర్షణలు, హింస వెల్లడి
- రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపణ



## ఒంటిమిట్ట శ్రీ కోదండరామునికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు



**కడప**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న.ముఖ్యమంత్రి దంపతులకు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. సందర్భంగా సీఎంకి శేషవస్త్రం అందించి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, ఒంటిమిట్ట రాములవారి చిత్రపటం అందజేశారు.



## కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ ఖాయం

- అసోంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు
- అసోం అసెంబ్లీ ఎన్నికల ఓటమితో రాహుల్ గాంధీ వంద అపజయాలను పూర్తి చేసుకుంటారని ఎద్దేవా

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు

- సామాన్య ప్రయాణికుల కోసమే: కేంద్రం
- కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి వెల్లడి



## 'ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు'

- అమిత్ షాకు లేఖ రాసిన దళపతి విజయ్?
- ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు జరిగాయంటూ టీవీకే అధినేత ఆరోపణ
- హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసిన దళపతి





## ఇది బీజేపీ లూట్ దివస్

- నిత్యావసరాల ధరలు పెరుగుతుండడంపై కాంగ్రెస్ ఫైర్
- ప్రజలు ఊరట కోరుకుంటుంటే, లూటీ చేస్తున్నారు
- దేశాన్ని దోపిడీ చేయడంపైనే మోదీ సర్కారు ఫోకస్
- టీ, తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయాయి
- 900కుపైగా ఔషధాల ధరలు పెరగబోతున్నాయి : కాంగ్రెస్



## దేశంలో అతిపెద్ద స్కామ్‌కు అమరావతి క్యాపిటల్

- వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్.
- అమరావతి ప్రజల రాజధాని కాదు.. కుంభకోణాల రాజధాని
- అమరావతి టెండర్లలో గూడుపుఠాణీ జరిగింది? మాఫియాగా ఏర్పడ్డారు
- తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీకి 1100 కోట్లు వృథా చేశారు
- అమరావతికి ఎవరూ వ్యతిరేకం కాదు

**తాడేపల్లి**

దేశంలో అతిపెద్ద స్కామ్ అమరావతి క్యాపిటల్ అని చెప్పుకొచ్చారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. అమరావతి ప్రజల రాజధాని కాదు.. కుంభకోణాల రాజధాని అని ఆరోపించారు. అమరావతి టెండర్లలో గూడుపుఠాణీ జరిగింది? మాఫియాగా ఏర్పడ్డారు అని అన్నారు. తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీకి 1100 కోట్లు వృథా చేశారని తెలిపారు. అమరావతికి ఎవరూ వ్యతిరేకం కాదు అంటూ క్లారిటీ - మిగతా3లో

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీ నిలబెట్టుకుంది

- అమరావతి బిల్లు లోక్‌సభ ఆమోదించడం పట్ల ప్రజలు సంతోషంతో ఉన్నారు
- అమరావతి బిల్లును లోక్‌సభ ఆమోదించడంపై పవన్ కల్యాణ్ హర్షం
- బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్
- చంద్రబాబు అపార అనుభవంతో అమరావతి అభివృద్ధి చెందుతోందని వెల్లడి



**అమరావతి**

అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు మరింత బలమైన గుణపాఠం నేర్పిస్తారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం పొందటం రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలని అన్నారు. పార్లమెంటులో చట్టబద్ధత పొందటం ద్వారా అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని ధీమా వెలిబుచ్చారు. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియచేసిన పక్షాలకు, ఎంపీలకు ధన్యవాదాలు - మిగతా3లో

## బంగాల్‌లో ఎస్ఐఆర్

47లక్షల అభ్యంతరాలు పరిష్కారం



- ఏప్రిల్ 7నాటికి మొత్తం పూర్తి చేయాలని సుప్రీం ఆదేశం
- బంగాల్ ఎస్ఐఆర్‌పై 60 లక్షల అభ్యంతరాలు
- ఇప్పటికే 47.4 లక్షల అభ్యంతరాల పరిష్కారం
- ఈ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు రేపు (గురువారం) రాజ్యసభ ముందుకు రానుంది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచాలి**

ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుందా అన్న అనుమానానికి ఈ చట్టసవరణ ముగింపు పలుకుతుందని బిల్లుపై చర్చలో ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత ఇచ్చేందుకు అంగీకరించిన ప్రధాని మోదీకి, అమిత్‌షాకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అనేది చంద్రబాబు ఆశయం, కల, ధ్యేయమని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కూటమి ఐక్యతకు కంకణబద్ధుడైన వ్యక్తి పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. జగన్ అణచివేత వల్లే అమరావతి ఒక ఉద్యమంగా మారి దేశాన్ని ఆకర్షించిందని పెమ్మసాని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో రాజధాని కీలక పాత్ర పోషిస్తుందని, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. అమరావతి ఏపీ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని నిర్ణయం, మార్పు కేంద్రం పరిధిలోనే ఉంటుందని 2022లో సుప్రీంకోర్టు చెప్పిందని పెమ్మసాని చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు.

అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంటులో చర్చ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అమరావతి చట్టబద్ధతకు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. అమరావతికి తగినన్ని నిధులు అందించి ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేలా కేంద్రం సహకరించాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీ ఇంకా పెండింగ్‌లోనే ఉందని మాణికం ఠాగూర్ అన్నారు. మిగిలిన హామీలన్నీ అమలు చేసి విభజనతో నష్టపోయిన ఏపీని ఆదుకోవాలని కోరారు.

**తప్పనిసరి పరిస్థితుల్లో రాజధాని ఏర్పడింది**

రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్‌సభలో ప్రకటించారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు తెచ్చిందని గుర్తుచేసిన బాలశౌరి ప్రజల పూర్తి మద్దతున్న అమరావతిని శాశ్వత రాజధానిగా



ఉంచాలని కోరారు. దేశం మొత్తం రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలిపితే వైఎస్సార్సీపీ మాత్రం వ్యతిరేకించడం దురదృష్టకరమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు సందర్భంగా లోక్‌సభలో కలిశెట్టి మాట్లాడారు. వైఎస్సార్సీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేసి రైతుల త్యాగాలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసంబద్ధంగా జరిగిన విభజన వల్ల నవ్యాంధ్రప్రదేశ్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో అమరావతి రాజధానిగా ఏర్పడిందని బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. అలాంటి రాజధానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు అనిశ్చితిలోకి నెట్టేశాయని ఆక్షేపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు-2014 పార్లమెంటు ఆమోదం పొందిందని పురందేశ్వరి గుర్తేచేశారు. కాబట్టి రాజధాని మార్పు విషయం కూడా పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని విషయంలో మరో రాష్ట్రానికి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు అమరావతికి చట్టబద్ధత బిల్లు చట్టరూపం దాల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**ఇక మూడు ముక్కలాటలు సాగబోవు**

అమరావతి చట్టబద్ధత చట్టంతో ఆంధ్రప్రదేశ్‌లో ఇక మూడు ముక్కలాటలు సాగబోవని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉద్ఘాటించారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టాక చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. రాజధాని అనేది కొన్ని నిర్మాణాల సముదాయమో, ఒక నగరమో కాదని సీఎం రమేష్ అన్నారు. అమరావతి తెలుగు ప్రజల గుండె చప్పుడని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అమరావతిని నాశనం చేయడానికే పూనుకుని అదే పనిగా దుశ్చర్యలకు పాల్పడిందని ఎండగట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే 30 ఏళ్లూ ఎన్డీఏ కూటమి పాలనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఎవరూ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదల్చలేరని కుండబద్ధలు కొట్టారు.

**అమరావతి బిల్లుకు వైఎస్సార్సీపీ వ్యతిరేకం**

అమరావతికి వ్యతిరేకం కాదంటూనే చట్టబద్ధత బిల్లును వైఎస్సార్సీపీ వ్యతిరేకించింది. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లును వ్యతిరేకిస్తున్నామంటూ వైఎస్సార్సీపీ ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లుతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎంపీ మిథున్‌రెడ్డి విమర్శించారు. అమరావతి పేరుతో హడావుడిగా బిల్లు తెచ్చేస్తే సరిపోదని రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# వైసీపీ కొత్త గేమ్ ప్లాన్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒక కొత్త పోరాటం మొదలైంది. అసెంబ్లీలో తగినంత సంఖ్యాబలం లేకపోయినా, అధికార కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. రాష్ట్ర స్థాయిలో శాసనమండలిని, జాతీయ స్థాయిలో పార్లమెంటును వేదికలుగా చేసుకుని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే ఈ కొత్త గేమ్ ప్లాన్ అసలు ఉద్దేశంగా కనిపిస్తోంది. అసెంబ్లీలో వైసీపీ బలం తక్కువగా ఉండటంతో, సభా కార్యక్రమాలకు దూరంగా ఉంటోంది వైసీపీ. అయితే శాసనమండలిని మాత్రం వదులుకోవడం లేదు. మండలిలో వైసీపీకి మెజారిటీ ఉండటాన్ని పూర్తిస్థాయిలో అనుకూలంగా మార్చుకుంటోంది. ఇటీవల 15 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రతిరోజూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారం, టీటీడీ నిర్ణయాలు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగ భర్తీ వంటి అంశాలపై వైసీపీ గట్టిగా పోరాడింది. లడ్డూ వివాదంపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టి, వరుసగా వాయిదా తీర్మానాలు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. చివరకు ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధం కాకపోయినా, కనీసం స్టేట్‌మెంట్ ఇచ్చేలా చేయగలిగింది. దీన్ని వైసీపీ నేతలు తమ నైతిక విజయంగా చెప్పుకుంటున్నారు. మండలిలో ఉన్న బలాన్ని వాడుకుంటూ అధికార పక్షాన్ని సమాధానం చెప్పాల్సిన పరిస్థితికి నెట్టడంలో వారు సఫలమవుతున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో పార్లమెంట్ వేదికను వైసీపీ వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. వైసీపీ



ఎంపీలు పార్లమెంట్‌లో గళం విప్పుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ దాడులు, శాంతిభద్రతల సమస్యలు, అమరావతి అప్పుల అంశాలను వారు ఢిల్లీ వేదికగా ఎండగడుతున్నారు. ఈ వ్యూహంలో భాగంగానే అనంతపురం జిల్లాకు చెందిన ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధుల వెసులుబాటు కల్పించడంలో వైసీపీ చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి తిరిగి అనుమతులు ఇవ్వడం తమ విజయమేనని వారు ఘంటాపథంగా చెబుతున్నారు. అసెంబ్లీని స్కిప్ చేసినా.. మండలి, పార్లమెంట్ ద్వారా తమ వాయిస్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో ఎమ్మెల్సీలు, మరోవైపు ఢిల్లీలో ఎంపీలు సమాంతరంగా పోరాటం చేస్తుండటంతో కూటమి సర్కార్ రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ డ్యూయల్ స్ట్రాటజీ ద్వారా వైసీపీ తన ఉనికిని చాటుకోవడమే కాకుండా, కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచగలుగుతోంది

# మారనున్న రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు

**విశాఖపట్టణం :** లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలని పునర్విభజించాలని.. వాటి సంఖ్య 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. ఏపీలో భౌగోళికంగా, రాజకీయంగా కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయ్. 50 శాతం సీట్లు పెంచాలని కేంద్రం తీసుకున్న నిర్ణయంతో.. రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య 263కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా.. ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడంతో.. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం ఉపయోగపడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితే.. దానికి తగినట్లుగా శాసన మండలిలోనూ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నాయ్. నియోజకవర్గాల పునర్విభజన అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తోంది. కొత్తగా 88 నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తారనే ప్రచారంతో.. రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయ్. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో జరగబోయే మార్పులపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఆయా వర్గాలకు కొత్తగా రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలపై.. ఇప్పటి నుంచే లెక్కలు కనిపిస్తున్నాయ్. యాడ్ అయ్యేది ఏంటి.. కోల్పోయేది ఏంటంటూ అంచనాలు వేసుకుంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం చట్టసభల్లో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో.. మొత్తం 36 ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ప్రకటించారు. ఇందులో 29 ఎస్సీలకు.. 7ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్‌తో నియోజకవర్గాలు పెరిగితే.. రిజర్వ్‌డ్ స్థానాలు కూడా పెరుగుతాయ్. ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 263కు చేరితే.. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు కూడా రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ చట్ట ప్రకారం.. డీలిమిటేషన్ తర్వాత.. ఎస్సీలకు దాదాపు 45 స్థానాలు.. ఎస్టీలకు 12 స్థానాలు రిజర్వ్ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ప్రస్తుతం ఎస్సీలకు రిజర్వు చేసిన స్థానాలు.. దాదాపు ప్రతి జిల్లాలో ఉండగా.. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రెండేసి స్థానాలు కేటాయించారు. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు ఎక్కువగా ఉత్తరాంధ్రకే పరిమితం చేశారు. పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరం తప్ప.. మిగిలిన ఆరు ఎస్టీ నియోజకవర్గాలు ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా పరిధిలోనే ఉన్నాయ్. ఇక అరకు పార్లమెంటు నియోజకవర్గానికి ఎస్టీలకు కేటాయించారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్ ప్రతిపాదనలతో.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయ్. ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలను ఆశిస్తున్న వాళ్లు.. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు.. డీలిమిటేషన్ పరిణామాలతో తీవ్ర ఉత్కంఠ అనుభవిస్తున్న పరిస్థితి. కొత్తగా 88 స్థానాలు రాబోతుండడంతో.. నియోజకవర్గాల ముఖచిత్రం పూర్తిగా మారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో నేతలు తమ అనువైన నియోజకవర్గాల ఏర్పాటు కోసం లెక్కలు వేసుకుంటున్నారు. తమకు పట్టున్న ప్రాంతాలను రిజర్వేషన్ కేటగిరీలో పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్న కొందరు సీనియర్ నేతలు.. ఇప్పుడు తమ నియోజవర్గాన్ని రిజర్వేషన్ కేటగిరీ నుంచి తప్పించి జనరల్ చేసుకోవాలని.. ముందు నుంచే పావులు కదుపుతున్నారట. ఏమైనా.. నియోజకవర్గాల పునర్విభజన మొదలైతే.. రాబోయే రోజుల్లో రాజకీయం సరికొత్త మలుపులు తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీ నిలబెట్టుకుంది

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్?షాకి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో అమరావతి ప్రజా రాజధానిగా, భావితరాల అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ విశ్వాసం వెలిబుచ్చారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత మగ్గానికి 200 యూనిట్లు, పవర్ లూమ్?కి 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 93,000 చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లకు లబ్ది చేకూరనుందని తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని అలానే ఉచిత విద్యుత్ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉత్పత్తి వ్యయం తగ్గి కొంత మేర ఉపశమనం లభిస్తుందని పవన్ వెల్లడించారు. 2017లో నేతన్నలు తనను కలిసి వారి కష్టాలు చెప్పుకొన్నప్పుడు తన మనసు చలించి వారికి తన వంతు అండగా నిలిచేందుకు చేనేత బ్రాండ్ అంబాసిడర్?గా ఉండేందుకు ముందుకు వచ్చానని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. వారంలో ఒక రోజు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని నేనిచ్చిన పిలుపు యువతలో చైతన్యం నింపిందని పేర్కొన్నారు. నివార్ తుపాను కారణంగా వెంకటగిరి చేనేత మగ్గాలకు నష్టం జరిగినప్పుడు స్వయంగా వెళ్లి వారి కష్టాలు చూసి అండగా ఉంటామని భరోసా ఇచ్చానని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్న వేళ కూటమి భాగస్వామ్యపక్షంగా ఉన్నందుకు ఆనందంగా ఉందని వెల్లడించారు. గడచిన 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకువెళ్తోందని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ప్రయోజనం పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశంలో అతిపెద్ద స్కామ్‌కు అమరావతి క్యాపిటల్

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'అమరావతిలో భయంకరమైన అవినీతి, దోపిడీ జరుగుతోంది. దేశంలో అతిపెద్ద స్కామ్‌కు అమరావతి క్యాపిటల్. అమరావతి ప్రజల క్యాపిటల్ కాదు.. స్కామ్‌ల రాజధాని. అమరావతి టెండర్లలో గూడుపుఠాణీ జరిగింది? మాఫియాగా ఏర్పడ్డారు. 2018లో ఏ పనులు, ఎవరు చేశారో, 2024లో టెండర్లు రద్దు చేసిన తర్వాత కూడా మళ్లీ అవే కంపెనీలకు పనులు దక్కాయి. ఒకవైపున అనూహ్యంగా రేట్లు పెంచి, మరో వైపున టెండర్లు రిగ్ చేశారు. ల్యాండు ఫ్రీ, ఇసుక ఫ్రీ, కరెంటు ఛార్జీల్లో రాయితీలు, జీఎస్టీ మినహాయింపు, సీనరేజీ మినహాయింపు, ఎన్ఏసీ మినహాయింపు ఇస్తున్నారు. ఇవన్నీ ఉన్నాసరే ఎస్ఎఫ్‌టీ చదరపు అడుగుకు రూ.11వేల నుంచి రూ.14వేలు చూపిస్తున్నారు. ప్రజల రాజధాని సంగతి దేవుడెరుగు అతిపెద్ద స్కాంకు, కరప్షన్‌కు చంద్రబాబు నిజంగానే క్యాపిటల్ చేసేశాడు. బెంగళూరు, హైదరాబాద్‌లాంటి మహా నగరాల్లో ఫైవ్ స్టార్ సదుపాయాలతో చదరపు అడుగుకు రూ.4,500 దాటదు. కానీ, అమరావతిలో టవర్-1కు 2018లో టెండర్ విలువ రూ.932 కోట్లు. కాంట్రాక్టర్‌కు అన్ని మినహాయింపులు ఇచ్చి టెండర్ పెంచారు. మొత్తం కాంట్రాక్ట్ విలువ 1762 కోట్లకు పెంచారు. టవర్-2కు 2018లో టెండర్ విలువ 762 కోట్లు. ఇప్పుడు అన్ని మినహాయింపులు ఇచ్చి 1545 కోట్లకు పెంచారు. జీఏడీ టవర్.. 2018లో కాంట్రాక్ట్ విలువ 554 కోట్లు. ఇప్పుడు జీఏడీ టవర్ పనులను రూ.1046 కోట్లకు పెంచేశారు.

**దేశంలోనే అతిపెద్ద స్కాంకు, కరప్షన్ కు బాబు క్యాపిటల్**

ఐదు టవర్లకు చదరపు అడుగుకు రూ.14795 ఖర్చు చేస్తున్నారు. తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీకి 1100 కోట్లు వృథా చేశారు. తెలంగాణ సచివాలయాన్ని కేసీఆర్ రూ.615 కోట్లతో కట్టారు. ఢిల్లీలో పార్లమెంట్ కొత్త భవనం రూ.970 కోట్లతో కట్టారు. మళ్లీ అసెంబ్లీ అంటూ రూ.1149 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మళ్లీ హైకోర్టు అంటూ రూ.1480 కోట్లు ఖర్చు చేస్తున్నారు. స్కామ్‌ల కోసం హైకోర్టు, అసెంబ్లీలను కూడా వదలడం లేదు. అసెంబ్లీ డిజైన్ల కోసం రూ.401 కోట్లు ఖర్చు చేశారు. మురుగు కాల్వల నుంచి వరదల వరకు ప్రతీచోటా బాబు అవినీతి జరిగింది. కొండవీటి వాగు-వారధి వరకు ఫ్లైఓవర్‌కు కిలోమీటర్‌కి 170 కోట్లా?. మా హయాంలో ఫ్లైఓవర్ల కోసం కిలోమీటర??కి రూ.35 కోట్లు ఖర్చు చేశాం. అమరావతిలో కి.మీకి 53 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అమరావతికి ఎవరూ వ్యతిరేకం కాదు' అని అన్నారు.

## కడపలో స్టీల్ ప్లాంట్ అడుగులు



**కడప :** ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె పరిసరాల్లో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి, సుమారు 3 వేల ఎకరాలకు పైగా భూమిని జిందాల్ స్టీల్ ఆంధ్ర లిమిటెడ్ సంస్థకు అప్పగిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దశాబ్దాలుగా రాయలసీమ ప్రజల కలగా ఉన్న ఈ ఉక్కు పరిశ్రమ సాకారం కావడానికి ఈ భూముల బదిలీ ఒక ప్రధాన మలుపుగా భావిస్తున్నారు. గతంలో ఈ ప్రాజెక్టు కోసం వివిధ సంస్థలతో చర్చలు జరిగినప్పటికీ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉక్కు ఉత్పత్తి చేసేందుకు జిందాల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్లాంట్ ద్వారా ఏటా దాదాపు 3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం జిందాల్ సంస్థ సుమారు రూ. 8,883 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. భూమి అప్పగింత ప్రక్రియ పూర్తి కావడంతో, ఇక ప్లాంట్ నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి ఊపందుకోవడమే కాకుండా, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేల సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన కడప జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా వెలిసే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్ రహదారి సౌకర్యాలను కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. భూసేకరణ సమయంలో స్థానిక రైతుల నుంచి వచ్చిన అభ్యర్థనలు, పరిహారం పంపిణీ వంటి అంశాలను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించింది. వైసీపీ హాయంలో శంకుస్థాపన జరిగినప్పటికీ.. భూ సమస్యలను పరిష్కరించకపోవడంతో పట్టాలెక్కలేదు. ఇప్పుడు ప్రభుత్వం అన్నీ పరిష్కరిస్తోంది. జిందాల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టడం వల్ల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తవుతుందని అటు రాజకీయ వర్గాలు, ఇటు పారిశ్రామిక నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ పారిశ్రామిక ముఖచిత్రంలో కడప స్టీల్ ప్లాంట్ ఒక మైలురాయిగా నిలవనుంది. స్టీల్ ప్లాంట్ నిర్మించాలన్నది దశాబ్దాల కల. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది గత కొన్నేళ్లుగా ఆలోచన. ఎట్టకేలకు అది కార్యరూపం దాల్చబోతోంది. ఈ పరిశ్రమ కోసం సేకరించిన మూడువేల ఎకరాలకు పైగా భూమిని జిందాల్ స్టీల్ ఆంధ్ర పరిశ్రమకు బదలాయించింది కూటమి ప్రభుత్వం. అందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. దశాబ్దాల కల నెరవేరే రోజు ఆసన్నం అయ్యింది. గతంలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు చాలా కంపెనీలతో చర్చలు జరిగాయి. అయితే అత్యున్నత ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి జిందాల్ స్టీల్ ఆంధ్ర కంపెనీ ముందుకు వచ్చింది. ఈ కంపెనీ దాదాపు మూడు మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిందాల్ స్టీల్ ఆంధ్ర కంపెనీ సుమారు రూ.8,883 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం విశేషం. ప్రధానమైన భూ బదలాయింపు జరగడంతో మిగిలిన పనులు మొదలు పెట్టనుంది జిందాల్వెనుకబడిన జిల్లాగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. శంకుస్థాపన కూడా చేసింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిహారం పంపిణీ పూర్తి అయ్యింది. మరోవైపు ప్లాంట్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. రహదారులతోపాటు తాగునీరు అందించాలని నిర్ణయించింది. మొత్తానికి అయితే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఒక ముందడుగు పడినట్లు అయ్యింది.

# కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**రద్దు చేసిన 29 చట్టాలను పునరుద్ధరించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం బి.కొత్తకోట పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్దఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లుధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లు దేశంలోని కార్మిక వర్గంపై తీవ్రమైన ప్రభావంచూపనున్నాయని ,ఇప్పటి వరకు అమల్లో ఉన్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన ఈ నాలుగు కోడ్లు కార్మికుల హక్కుల ను కుదించే విధంగా రూపొందించబడ్డాయని ఆరోపించారు. పరిశ్రమ సంబంధాల కోడ్ ద్వారా 300 మంది కార్మికులు ఉన్న సంస్థలకు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించే అవకాశం కల్పించడం ద్వారా ఉద్యోగ భద్రతను తీవ్రంగా దెబ్బతీశారు. అలాగే సమ్మె హక్కుపై కఠిన నిబంధ నలు విధించడం ద్వారా కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోంది అన్నారు .ఫిక్స్డ టర్మ్ ఉద్యోగాల పేరుతో శాశ్వత ఉద్యోగాలను తగ్గించి, కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహించడం వల్ల కార్మికులు ఎప్పటికప్పుడు అస్థిరతలో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సామాజిక భద్రత కోడ్ ఉన్నప్పటికీ, అసంఘటిత రంగంలోని కార్మికులకు పూర్తి రక్షణ లభించే హామీ లేదు.కాబట్టి ఈ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, కార్మికులకు రక్షణ కల్పించే పాత చట్టాలను కొనసాగించాలని ఏఐటీయూసీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బలపరుస్తున్నదని, రాష్ట్రంలో పెంచిన పనిగంటలను తగ్గించి,8 గంటల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలీ, ఆటో కార్మికులకు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భవణ నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ కార్యదర్శి వేణు గోపాల్ రెడ్డి, బాలకృష్ణ,హరి, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అనంతపురంలో నిరుద్యోగ సమస్యపై విద్యార్థి

**-యువజన సంఘాల నిరసన**



**(ప్రజా జ్యోతి,జిల్లా ప్రతినిధి, ఏప్రియల్ 01)** అనంతపురం జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం విద్యార్థి, యువజన ఐక్య సంఘాలు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడిఎస్యు, ఎన్ఎస్యుఐ, వైఎస్ఆర్ఎస్యు, ఏఐఎస్బి, బీసీవై, వైఎస్ఆర్ యూత్ నాయకులు కలిసి నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్య పూర్తి చేసిన లక్షలాది మంది యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉపాధి లేక యువత ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న సుమారు 2.30 లక్షల ఉద్యోగాలతో సమగ్ర మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 19 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగాల గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని కూడా విజ్ఞప్తి చేశారు. అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి బకాయిలతో సహా చెల్లించాలని, విద్యుత్, దేవదాయ, వ్యవసాయ, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమం, అటవీ తదితర శాఖల్లో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజనులను ఐక్యం చేసి దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే చలో అమరావతి కార్యక్రమానికి పిలుపునిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కావలి కోట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పరమేష్, గిరి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర సమన్వయకర్త నరేష్, పీడిఎస్యు జిల్లా నాయకులు, వైఎస్ఆర్ఎస్యు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పృథ్వి, బీసీవై రాష్ట్ర అధ్యక్షుడు సురేష్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు ఓబులేసు, వైఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, దత్తతో పాటు ఇతర యువజన నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా'

**కృష్ణవరంలో ఘనంగా పింఛన్ల పంపిణీ**



**ఎటపాక, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎటపాక మండలంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. బుధవారం రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి భాస్కర్ ఆదేశాల మేరకు మండలంలోని కృష్ణవరం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు దానె రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు, అధికారులు కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా దానె రాజు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే శిరీషా దేవి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. గత పాలకుల కాలంలో ఎదురైన ఇబ్బందులు తొలగిపోయి, ప్రస్తుతం గౌరవప్రదంగా పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. పెరిగిన పింఛన్ మొత్తాన్ని అందుకున్న వృద్ధులు, వితంతువులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను అభినందించారు. తమకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు దానె రాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్. విజయ, గ్రామస్తులు చిచ్చడి సూరిబాబు, పర్శిక భద్రయ్యతో పాటు గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పింఛన్లను లబ్ధిదారుల ముంగిటకే అందజేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

## ఫస్ట్ తారీకు వచ్చింది అంటే ఆంధ్రప్రదేశ్ లో అది పేదల పండుగ...




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** రాష్ట్రవ్యాప్తంగా " పేదల సేవలోబిఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. లబ్ధిదారుల ఇల్ల వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్ము ను అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది. ఉదయం 10 గంటల వరకు 80 శాతం మేరా పెన్షన్లు అందజేశారు.. ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు ఎస్సీ కాలనీ లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించనున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు

## నిస్సహాయులకు అండగా కూటమి ప్రభుత్వం సంక్షేమం పథకాలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** అభివృద్ధి తోపాటు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృ ష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనసులో చెరగని స్థానాన్ని సంపాదించారు అన్నారు.

## వేసవి కాలంలో శరీరాన్ని కాపాడే సహజ ఆరోగ్య చిట్కాలు..



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** ధనియాల నీరు రాత్రి ఒక చెంచా ధనియాలు నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీరు తాగితే..
శరీర వేడి తగ్గుతుంది.
మూత్ర సమస్యలు తగ్గుతాయి.
జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

**2. ఉసిరి -- శరీరానికి సహజ కూలింగ్:**
ప్రతిరోజూ ఒక ఉసిరికాయ లేదా ఉసిరి రసం తీసుకుంటే..
శరీర వేడి తగ్గుతుంది.
రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**3. కొబ్బరి నీరు :**
రోజుకు ఒక గ్లాస్ కొబ్బరి నీరు తాగితే..
శరీరంలో నీటి లోపం రాదు.
అలసట త్వరగా తగ్గుతుంది.
శరీరానికి అవసరమైన ఖనిజాలు లభిస్తాయి.

**4. మజ్జిగ :**
వేసవిలో ప్రతిరోజూ మజ్జిగ తాగడం చాలా మంచిది..
జీర్ణక్రియ మెరుగవుతుంది.
శరీరానికి చల్లదనం ఇస్తుంది.
డీహైడ్రేషన్ తగ్గిస్తుంది.

**5. పుచ్చకాయ :**
వేసవిలో ఎక్కువగా పుచ్చకాయ తినడం వల్ల..
శరీరం హైడ్రేట్ అవుతుంది.
శరీర వేడి తగ్గుతుంది.
మూత్రపిండాలు శుభ్రంగా పనిచేస్తాయి.

**6. తాటి ముంజలు :**
వేసవి కాలంలో తాటి ముంజలు తింటే..
శరీరానికి చల్లదనం కలుగుతుంది.
అలసట తగ్గుతుంది శరీరవేడి తగ్గుతుంది

## కాగువాడ గ్రామంలో చేనేత మరియు ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్.



**తేది. 01/04/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్. పాతపట్నం నేతన్నల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపు తున్న కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే ఎంజీఆర్ ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నేతన్నలు. చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు కరెంటు ఉచితం. మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు వరకు ఉచితం. కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి నేత కార్మికులకు ఆదాయం పెరిగేలా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ నేతన్నల సంక్షేమమే లక్ష్యం - ప్రతి కుటుంబానికి లభించేలా చర్యలు.పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం కాగువాడ వస్త్రపురి కాలనీలో ఈ రోజు నిర్వహించిన చేనేత మరియు ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామి డి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన నేతన్నలకు చేనేత పింఛన్లు పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేత అన్నలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులు మన సంప్రదాయాలకు ప్రతీకలు అని, వారి కష్టం వల్లే మన సంస్కృతి నిలబడు తోందని తెలిపారు.ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా విద్యుత్ సబ్సిడీలు, పింఛన్లు, ముడిసరుకు సబ్సిడీలు వంటి చర్యల ద్వారా చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే, నేతన్నల జీవనోపాధి మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రతి చేనేత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నేతన్నలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ సీపీ యూత్ ప్రధాన కార్యదర్శి బుద్ధ గణేష్



**కాకినాడ జిల్లా ఏప్రిల్ :01( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బుద్ధ గణేష్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గణేష్ భేటీల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పలు సమస్యలను మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా కాకినాడ జిల్లాకు సంబంధించిన స్థానిక అంశాలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లు లేదా పార్టీ పరమైన కార్యక్రమాలపై.బుద్ధా గణేష్ చర్చించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం క్రియాశీలకంగా ఉంటుంది కాబట్టి రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో తమ వంతు కృషి చేస్తానని గణేష్ హామీ ఇచ్చారు

# ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య**



**ఎటపాక, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని వృద్ధులకు, వికలాంగులకు మరియు వితంతువులకు ఆయన స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలన్నదే మా నాయకత్వ ఆలోచన అని అన్నారు.పెన్షన్ల పెంపు ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కలుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో టీడీపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్వో పుష్పవతి, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని జయ ప్రదం చేయండి.



**ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** ఈ నెల 5న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జరుగు స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, దళిత హక్కుల పరిరక్షకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కోర్ కమిటి సభ్యులు కదిరికోట ఆదెన్న పిలుపునిచ్చారు. బుధవారం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి)జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్,జయంతి ఉత్సవ కమిటి సభ్యులు గంజహళ్ళి మహదేవ్ మాదిగ, రుద్రాక్షల దస్తగిరి బుడగ జంగం, గుడికల్ స్వామి దాసు లతో కలిసి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతోత్సవ సభ కరపత్రంలను విడుదల చేశారు. ఈ జయంతోత్సవ సభ ఈ నెల 5న ఉదయం:10:30 ని.లకు ఎమ్మిగనూరు పట్టణంలో శివ సర్కిల్ నందు గల కెవిపిఎస్ ఆఫీసు నందు కమిటి కన్వీనర్ యస్.దేవసహాయం, చైర్మన్ డా.సంకుల మహాలింగప్ప బుడగ జంగం అధ్యక్షతన, కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి. భాస్కర్, జి.ఆనంద్ చైతన్య మాదిగ, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ ల పర్యవేక్షణలో జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ పార్లమెంటులో 50 ఏళ్ల పాటు ఓటమి ఎరగక మంత్రి పదవులు చేపట్టి, దేశ సమగ్రతకు, జాతి సమైక్యతకు,దళిత జాతి అభ్యున్నతికి కృషి చేసి,విశిష్ట సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని, సమతా వాది,అజాత శత్రువు,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నేటి తరానికి దార్శనికుడన్నారు. జాతీయోద్యమమైన భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అగ్రనేతల సరసన ఒక దళితుడు జగ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర పోషించి గాంధేయ వాదముతో నమ్మిన సిద్ధాంతాల కోసం కృషి సల్పిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. జగ్జీవన్ రామ్ జయంతోత్సవ సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, రోజా ఆర్ట్స్ ఉసేని,సుమాల అంతోని, సప్పోగు తిమ్మన్న, కూలూరు ఇసాక్,కనకవీడు రాజు, దివాకర్ చైతన్య మాదిగ, సుమాల రాజు, అల్వాల నాగరాజు,కోటేకల్ చిన్నప్ప, చిలకలడోణ డానియల్, మాచాపురం మాల గంగన్న, సోగనూరు రాముడు, కందనాతి లాజరు, ఎర్రకోట అరుణ్,కడివెళ్ళ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ = 01** నాలుగు లేబర్ కొడ్స్ ను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తాంలి నాలుగు లేబర్ కొడ్స్ అమలుకు వ్యతిరేకంగా నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య నాలుగు లేబర్ కొడ్స్ అమలను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా శ్రీనివాస్ సెంటర్ నందు నిరసన తెలియజేయడం జరిగిందని నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య గారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మురళీధర్, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్,డిప్యూటీ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి ఓబులేసు, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాప్,ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు రమణ రెడ్డి, మస్తాన్, రమణ రెడ్డి, సిద్దయ్య, నాయకులు చౌడప్ప, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నివాళలు అర్పించిన గగుల.బ్రిజేంద్రరెడ్డి



**అళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01 (జ.మదుసుదన్ రెడ్డి )** రుద్రవరం మండలం, నరసాపురం గ్రామస్తులు నాగయ్య (రిటైర్డ్ ఎంఈవో) గారు (70 సం.) అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి గారు వారి పార్థివ దేహానికి పూల మాల వేశి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు తదితరులు పాల్గోన్నారు

## విక్కీ రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రాలు ఎన్నోఅందు కోవాలి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** కోవెలకుంట్ల పట్టణానికి చెందినటువంటి విక్కీ ఫౌండేషన్ అధినేత విక్కీ ప్రతాపరెడ్డి సేవా కార్యక్రమంలో గత 8 9 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవ చేస్తున్నందుకు ఆయనకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను మొన్న సోమవారము కలెక్టర్ గారి చేతులమీదుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ గారి చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకోవడం సంతోషించదగ్గ విషయం. పేద ప్రజలకు సేవ చేయాలనే వ్యక్తులు విక్కిని ఆదర్శంగా చేసుకొని ముందుకు నడవాలని నేను కోరుచున్నాను

# ఎన్టీఆర్ భరోస పింఛన్ల పంపిని చేసిన ఏమ్మేల్యే భూమా అఖిలప్రియ గారు



**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01(జ.మదుసుదన్ రెడ్డి )**ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ప్రభుత్వం ప్రజలను ఎలా గుర్తిస్తుందంటే అందరికీ అర్థమవుతుంది ఎందుకంటే గతంలో వైసీపీ ప్రభుత్వంలో గవర్నమెంట్ ఉద్యోగస్తులకు జీతలు ప్రజలకు ఎన్నడూ కూడా సరైన సమయానికి పింఛన్ పంపిణీ చేయలేదని, మా ప్రభుత్వం అలా కాదని ఒకటో తారీకు ఆదివారం పడితే ముందు రోజే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. సీఎం చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీల మేరకు వీవర్స్ కి 500 యూనిట్లు కరెంట్ ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వం లో కరెంటు తొమ్మిది సార్లు పెంచడం జరిగిందని టిడిపి ప్రభుత్వం వచ్చాక రెండు సంవత్సరాలైనా కూడా ఒక రూపాయి కూడా పెంచలేదని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి చేసి చూపిస్తున్నారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో వీవర్స్ ఎక్కువగా ఉండేవారని, గత వైసిపి ప్రభుత్వం లో కరెంటు చార్జీలు ఎక్కువ కావడంతో చాలామంది వలస వెళ్లడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ అలా కాకుండా మళ్లీ ఆళ్లగడ్డ ఏరియాలో వివర్స్ ఎక్కువగా ఉండి చీరలు నేసేలాగా చూస్తానని, శ్రీకాళహస్తిలో కలంకారి వర్క్ ఎలా చేసి చూపిస్తున్నారో అలాగే అహోబిలంలో ప్రమోషన్ చేసి చూపించి వారికి ఉపాధి కల్పించేలాగా చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..

# ఎన్టీఆర్ భరోసాపింఛన్ల పంపిణీ

**చేసిన శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ!..**



**ఆళ్లగడ్డ ఏప్రిల్1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,ప్రభుత్వం ప్రజలను ఎలా గుర్తిస్తుందంటే అందరికీ అర్థమవుతుంది ఎందుకంటే గతంలో వైసీపీ ప్రభుత్వంలో గవర్నమెంట్ ఉద్యోగస్తులకు జీతలు ప్రజలకు ఎన్నడూ కూడా సరైన సమయానికి పింఛన్ పంపిణీ చేయలేదని,మా ప్రభుత్వం అలా కాదని ఒకటో తారీకు ఆదివారం పడితే ముందు రోజే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇచ్చిన హామీల మేరకు వీవర్స్ కి 500 యూనిట్లు కరెంట్ ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వం లో కరెంటు తొమ్మిది సార్లు పెంచడం జరిగిందని టిడిపి ప్రభుత్వం వచ్చాక రెండు సంవత్సరాలైనా కూడా ఒక రూపాయి కూడా పెంచలేదని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి చేసి చూపిస్తున్నారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో వీవర్స్ ఎక్కువగా ఉండేవారని,గత వైసిపి ప్రభుత్వం లో కరెంటు చార్జీలు ఎక్కువ కావడంతో చాలామంది వలస వెళ్లడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ అలా కాకుండా మళ్లీ ఆళ్లగడ్డ ఏరియాలో వివర్స్ ఎక్కువగా ఉండి చీరలు నేసేలాగా చూస్తానని, శ్రీకాళహస్తిలో కలంకారి వర్క్ ఎలా చేసి చూపిస్తున్నారో అలాగే అహోబిలంలో ప్రమోషన్ చేసి చూపించి వారికి ఉపాధి కల్పించేలాగా చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టబడును మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారు సారుద్యంలో ప్రతి నెల ఒకటో తారీకన, పింఛన్ల పంపిణీ కార్యక్రమం తూచా తప్పకుండా ఆనవాయితీగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా 1.4.2026. తారీకున కోవెలకుంట్ల మండలం భీమునిపాడు సచివాలయ సిబ్బంది తోపాటు నంద్యాల జిల్లా విజిలెన్స్, అండ్ మాని టీం కమిటీ సభ్యులు భోధనం. బాలనాగన్న భీమునిపాడు ఎస్సీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## విందులో పాల్గోన్న కాటసాని



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** బనగానపల్లె పట్టణం కరీంబాగ్ కాలనీ కి చెందిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అనిల్ ఆహ్వానం మేరకు విందు కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో అత్తార్ జాహిద్ హుస్సేన్,బండి బ్రహ్మానంద రెడ్డి,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,కిషోర్,తదితరులు పాల్గోన్నారు

## చెన్నంపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**ఎటపాక, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం చెన్నంపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి నెల 1న గ్రామాల వారీగా పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు రూ.6,000, వితంతువులకు రూ.4,000, కిడ్నీ రోగులకు రూ.10,000, పూర్తిగా మంచానికే పరిమితమైన వికలాంగులకు రూ.15,000 అందిస్తున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర నిధులు విడుదలవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న సీఎం నారా చంద్రబాబునాయుడు




**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రీల్ 01( జి. మదుసుధన్ రెడ్డి )** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నంద్యాలలోని తెలుగుగంగా ఆఫీస్ లో మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది... మొన్న జరిగిన అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు గారు మన రాజధాని అమరావతి అని ప్రకటించిన విషయంపై ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల కోసం కట్టుబడి ఉంటాడని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...2014 2019 మధ్యలో సీఎం చంద్రబాబు నాయుడు గారు రాజధాని కోసమై 30 వేల ఎకరాలు ఆ రోజుల్లోనే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు ఇవ్వడం జరిగిందని కానీ మళ్లీ టీడీపీ ప్రభుత్వం రాకపోవడంతో వైసిపి నాయకులు ఏదో చేస్తారులే అని అనుకుంటే మూడు రాజధానులు అంటూ మూడుముక్కల ఆట ఆడి ఎక్కడ ఏమి లేకుండా గాలికి వదిలేసిన వైసిపి నాయకులు అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రజలందరికీ కోసం ఒక నిర్ణయం తీసుకొని మనకంటూ ఒక రాజధాని ఉండాలని అమరావతిని డిసైడ్ చేయడం ప్రజలందరికీ చాలా సంతోషంగా ఉందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. పేర్ని నాని మొన్న ఏదో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారు రోడ్లు అభివృద్ధి పనులు అంతకుమించి ఏం చేశారంటూ మాట్లాడుతున్నారు వైసీపీ ప్రభుత్వంలో మీరు ఏమి చేశారని నేను ప్రశ్నిస్తున్నాను, మాజీ మంత్రులు కేవలం మీరు మీ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు సీఎం చంద్రబాబు నాయుడు గారిని లోకేష్ అన్నను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు గాని అభివృద్ధి గురించి గానీ ప్రజల గురించి గానీ ఎన్నడూ ఎక్కడా కూడా మాట్లాడటం లేదని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. రైతుల కోసం నీటి గురించి అలాగే ప్రజలు పడే ఇబ్బందుల గురించి నిరుద్యోగ యువతీ యువతుల కోసం పరిశ్రమలు తీసుకురావడం గురించి కేవలం కూటమి ప్రభుత్వమే ముందుండి చేస్తున్నారు కానీ గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# లక్ష్మీపురం పంచాయతీలో నూతన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ

**ఎటపాక, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పట్టుచీర గ్రామంలో నూతన స్పౌజ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎటపాక మండలం ప్రధాన కార్యదర్శి కణితి మధు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా స్పౌజ్ పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వితంతువులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తలసీమియా, కిడ్నీ రోగులకు రూ.10,000 చొప్పున భరోసా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమిదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, ఉండేటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, పెనుబల్లి వెంకటేష్, సచివాలయ సిబ్బంది, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా'

**పల్లంకుర్రు లో ఘనంగా పింఛన్ల పంపిణీ**



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం కాట్రేనికోన మండలంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. బుధవారం ముమ్మిడివరం శాసనసభ్యులు ఆదేశాల మేరకు కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కాట్రేనికోన తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బడుగు పుల్లారావు మరియు నాయకులు ఆధ్వర్యంలో గ్రామస్తులు, అధికారులు కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా బడుగు పుల్లారావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. గత పాలకుల కాలంలో ఎదురైన ఇబ్బందులు తొలగిపోయి, ప్రస్తుతం గౌరవప్రదంగా పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. పెరిగిన పింఛన్ మొత్తాన్ని అందుకున్న వృద్ధులు, వితంతువులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పింఛన్లను లబ్ధిదారుల ముంగిటకే అందజేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు,ఏ.ఐ.టి.యు.సి

**బనగానపల్లె,ఏప్రిల్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తాం.నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన,ఏ.ఐ. టి.యు, నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, నాలుగు లేబర్ కోడ్స్ అమలను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఏ.ఐ. టి.యు.సి, ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా శ్రీనివాస్ సెంటర్ నందు నిరసన తెలియజేయడం జరిగిందని నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మురళీధర్, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్,డిప్యూటీ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా




అధ్యక్షురాలు సుశీలమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి ఓబులేసు, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాప్,ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు రమణ రెడ్డి, మస్తాన్, రమణ రెడ్డి, సిద్దయ్య, ఐ.ఎఫ్.టి.యు, నాయకులు చౌడప్ప, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో... టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ.

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని 25వ వార్డు ఎస్.ఎం.టీ కాలనీలో నిర్వహించిన పేదల సేవలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. వృద్ధాప్య, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఈరోజు నుండి అమలు చేస్తున్న "చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం" ద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి, చేనేత కుటుంబాలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదనంగా, మహిళల కోసం స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకం, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, కానిస్టేబుల్ ఉద్యోగాలు తదితర సంక్షేమ మరియు ఉపాధి కార్యక్రమాలను ప్రస్తావించారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య,పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ,మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ, వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షునిగా వి.తిరుపేలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి ఎప్రిల్ 01** గౌరవ కోయిలకుంట్ల న్యాయవాద సంఘ సభ్యులు కు తెలియజేయు విషయము మన కోవెలకుంట్ల న్యాయవాద సంఘం నూతన కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగినది. నూతన అధ్యక్షునిగా వి. తిరుపేలు ,సెక్రెటరీగా కే రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ గా కె రమేష్ ,జాయింట్ సెక్రటరీగా ఎం. చంద్రుడు ,కోశాధికారిగా సి .నాగ శేషు ,లేడీస్ సెక్రటరీగా వి. లక్ష్మీదేవి ,లైబ్రరీ సెక్రటరీగా అమీరనేస్ బేగం నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగినది .ఈ కమిటీ 31-3-2027 వరకు కొనసాగుతుందని కమిటీ తీర్మానించింది .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి !..



**బనగానపల్లె ఏప్రిల్1(ప్రజాజ్యోతి ప్రతినిది)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టబడును మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి,జనార్దన్ రెడ్డి, సారుద్యంలో ప్రతినెలఒకటో తారీకన,పింఛన్ల పంపిణీ కార్యక్రమం తూచా తప్పకుండా ఆనవాయితీగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్1 తారీకున కోవెలకుంట్ల మండలం భీమునిపాడు సచివాలయ సిబ్బంది తోపాటు నంద్యాల జిల్లా విజిలెన్స్,అండ్ మాని టీంకమిటీ సభ్యులు భోధనం బాలనాగన్న, భీమునిపాడు ఎస్సీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

## నివాళ్ళర్పించిన గంగుల. బ్రిజేంద్రరెడ్డి!..



**అళ్లగడ్డ,ఏప్రిల్1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**రుద్రవరం మండలం, నరసాపురం గ్రామస్తులు నాగయ్య రిటైర్డ్ ఎం.ఈ.వో,70 సంత్సరాలు అనారోగ్యం కారణంగా మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి,ఆయన పార్థివ దేహానికి పూల మాలవేసి,నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సహకరించిన వి కేర్ ఫౌండేషన్




**చింతూరు ఏప్రిల్. 1ప్రజాజ్యోతి** ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ పరిధిలోని ఆశా వర్కర్లకు శిక్షణ ఇవ్వటానికి, అలాగే రాబోయే కాలంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ ఏర్పాటు చేసే నిమిత్తం, సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ ఒక ప్రత్యేకమైన నిర్మాణాన్ని చేపట్టి ఈరోజు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణానికి సహకరించిన వి కేర్ ఫౌండేషన్ ప్రతినిధిగా సింధు సమారిటన్స్ టీం నుండి సభ్యులు రామ్ కుమార్ ప్రసాద్,దామోదర్ సంజయ్ ఏడుగురాళ్ల పల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిహానా ఇతర హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఏడుగు రాళ్లపల్లి వైస్ ఎంపీపీ అర్జున్ పేగ సర్పంచ్ చంద్రయ్య పాల్గొనటం జరిగింది.

# వసతి గృహాల్లో ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు

**పట్టుదలతో కష్టపడి చదవండి**

**బాల్య వివాహాలు వద్దు:స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహాలు చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**ఎమ్మిగనూరు,గోనెగండ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.

బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వెనుకబడిన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్ లో కూరగాయలు, ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజనం,బాల్య వివాహాలు తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. మొదటగా స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఎండిపోయిన పచ్చిమిర్చి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన





భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భోజనం, విద్య,వసతి తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా, ఆహారం నాణ్యత ఎలా ఉంది, సరిపడా ఇస్తున్నారా అని ఆరా తీశారు. వారానికి ఎన్ని గుడ్లు అందిస్తున్నారు , చిక్కీలు వంటి పోషకాహారం అందుతున్నాయా అనే విషయాలను అడిగి కూడా తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, టాయిలెట్ల పరిశుభ్రత, వసతి గృహంలో ఇతర సౌకర్యాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.. అలాగే బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ, ఎక్కడైనా అలాంటివి గమనించినట్లయితే వెంటనే ఉపాధ్యాయులు లేదా వార్డెన్ కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలు వద్దని, జీవితంలో స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఎంపీడీవో మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** మొన్నటి రోజున ఒకరోజు అసెంబ్లీ సమావేశం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పవన్ కళ్యాణ్ గారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి గురించి పలు విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం లో సిసి రోడ్లు, డ్రైనేజీలు,కల్వర్టులకు నిధులు విడుదల చేసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి విన్నవించినట్లు తెలిపారు.

## ఏప్రిల్ 14 డా: బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి బైక్ ర్యాలీని విజయవంతం చేద్దాం

బైక్ ర్యాలీ పోస్టర్ విడుదల



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** భారతరత్న డా: బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీన సాయంత్రం 4:00 గంటల గుంతకల్లు పట్టణం లో భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయటం జరిగిందని అందుకు సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాల యం పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు గోడ పత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాటాడు తూ అంబేద్కర్ జయంతి ర్యాలీ మొదట పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుండి ప్రారంభం అయ్యి వాల్మీకి సర్కిల్, అరవై అడుగుల రోడ్డు రాయల్ సర్కిల్, కూరగాయల మార్కెట్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర ముగుస్తుంది కావున ఈ కార్యక్రమానికి యువకులు, అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవం తం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా విక్రయాలు ప్రారంభం



**దువ్వూరు, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా విక్రయాలు సొసైటీ చైర్మన్ పోలు రామ్మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రైతులు తమ సమీపంలోని సొసైటీ,రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డు ద్వారా యూరియాను పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగా తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపినేని రాంబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గలుగు రామచంద్రుడు, భాస్కర్ రెడ్డి,రామ లక్ష్మిరెడ్డి, మండల టిడిపి నాయకులు,రైతులు,సోసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

– మండల కన్వీనర్ కాశీం వలి



**నందవరం ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని జగ్గాపురం,బాపురం గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన టిడిపి మండల కన్వీనర్ కాసిం వలి.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం లచ్చప్ప, గ్రామ నాయకులు నరసింహులు, గట్టల రంగన్న , ఎల్ఐసి గోపాల్, తిమ్మప్ప, బాపురం శీను, కుమ్మరి కృష్ణ,ఎంపిఈఓ ప్రశాంతి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఏకాంబరేశ్వరుల కళ్యాణ మహోత్సవం

– కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తజనం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఆలయంలో శ్రీ కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం, కంచి కామాక్షి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నేటికి 45 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు,లక్ష్మీ దంపతులు ధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ ,మీనా దంపతులతో పాటు పలువురు దంపతులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణాన్ని జరిపించారం వీరితోపాటు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,స్తానిక సర్పంచ్ రేగిడి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు .,పురోహితులు కూనపులి విశ్వనాథ శర్మ కూనపులి నాగేశ్వర శర్మ మంత్రోర్చనల మద్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి 18 ద్రవ్యాలతో కంచి కామాక్షి అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. కళ్యాణ మహోత్సవం లో భాగంగా ముందుగా స్వామి , అమ్మవారిని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని ,అమ్మవారిని ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. శుభ ముహూర్త సమయాన మంగళ వాయిద్యాలు , మేళ తాళాల నడుమ వేద మంత్రాలతో అర్చకులు జీలకర్ర బెల్లం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, తలంబ్రాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొందూరు ,జి సిగడాం మండలాల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ,భక్తులు పాల్గొన్నార్.

## ఘనంగా శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

**మెలియాపుట్టి (ప్రతినిది )పి. రవి కుమార్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01** ఈరోజు మెలియాపుట్టి మండల పరిధిలో ఏప్రిల్ 01వ తేదీన. బుధవారం హరిహరసుతుడు అయ్యప్ప స్వామి పుట్టినరోజు మహోత్సవం సందర్భంగా కీర్తిశేషులు సుసరాపుచంద్రశేఖర్ గురుస్వామి ఆశీస్సులతో అలాగే కూర్మారావ్ గురుస్వామి ఆధ్వర్యంలో మరియు కమిటీ సభ్యులు స్వామి వారి జన్మ నక్షత్రం(ఉత్తరా నక్షత్రం) ఉదయం నుంచి స్వామి వారి భక్తులందరూ అలాగే గ్రామ ప్రజలు అక్కడకు విచ్చేసి పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు పడిపూజ కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాదాలు అలాగే స్వామి భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి ఊరేగింపుకు పెద్ద సంఖ్యలో స్వామి భక్తులు, మరియు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు ఈ రికార్యక్రమం అలాగే 10 గంటలకు హారతి ముగింపు కార్యక్రమం

## ఘనంగా శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు



**మెలియాపుట్టి (ప్రతినిది )లిపి. రవి కుమార్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01** ఈరోజు మెలియాపుట్టి మండల పరిధిలో ఏప్రిల్ 01వ తేదీన. బుధవారం హరిహర సుతుడు అయ్యప్ప స్వామి పుట్టినరోజు మహోత్సవం సందర్భంగా కీర్తిశేషులు సుసరాపుచంద్రశేఖర్ గురుస్వామి ఆశీస్సులతో అలాగే కూర్మారావ్ గురుస్వామి ఆధ్వర్యంలో మరియు కమిటీ సభ్యులు స్వామి వారి జన్మ నక్షత్రం(ఉత్తరా నక్షత్రం) ఉదయం నుంచి స్వామి వారి భక్తులందరూ అలాగే గ్రామ ప్రజలు అక్కడకు విచ్చేసి పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు పడిపూజ కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాదాలు అలాగే స్వామి భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి ఊరేగింపుకు పెద్ద సంఖ్యలో స్వామి భక్తులు, మరియు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు ఈ రికార్యక్రమం అలాగే 10 గంటలకు హారతి ముగింపు కార్యక్రమం

## 4న రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** ఈస్టర్ పర్వ దినాన్ని పురస్కరించుకుని పట్టణం లో అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేది న పట్టణం లో భారీ ఎత్తున రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పాస్టర్ యాకోబు తెలిపారు.యం బి చర్చ్ దగ్గర నుండి ప్రారంభం అవుతుంది.ఈ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ టీ షర్టులను ఆవిష్కరించారు. 4వ తేది న ఉదయం 6గంటలకు ఎంపీ చర్చి నుంచి సోమప్ప సర్కిల్ వరకు క్రైస్తవ సోదరులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## వాహనాల తనిఖీల్లో గంజాయి పట్టివేత



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రహదారిలో రూరల్ ఎస్ఐ వాహనాలు తనిఖీలు చేస్తుండగా గంజాయి పట్టబడింది. రూరల్ ఎస్సై బాలముని తెలిపిన వివరాల మేరకు గుంతకల్లు పట్టణం లోని దోనిముక్కల రహదారి లో గల బైపాస్ బ్రిడ్జి దగ్గర ఎస్ఐ బాల ముని తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా కర్నూ లు జిల్లా చిప్పగిరి మండలం దేగులపాడు గ్రామం నుంచి బెంగళూరుకి తిరుగు ప్రయాణంలో కారులో వెళుతున్న వ్యక్తి వాహనం తనికి చేయగా వాహనంలో గంజాయిని తీసుకెళుతున్నా డు దీనితో పోలీసులు అరుణ్ కుమార్ అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకొని ఒక కిలో గంజాయిని, కారు ను స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ బాలముని తెలిపారు. రూరల్ పోలీస్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేసిన- ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలోని ఎంపీపీ స్కూల్ను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని పిల్లలకి అందించాలని వంట ఏజెన్సీలకు తెలిపారు. దీనితోపాటు అదే గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ప్రతిరోజు 100% పిల్లలు హాజరయ్యే విధంగా చూడాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించడమైనది. తర్వాత పెన్షన్ పంపిణీ లో పాల్గొని ప్రభుత్వము ద్వారా జరిగే సర్వేలకు స్థానిక అధికారులు వివరాలు అడిగినప్పుడు సహకరించాలని, ప్రభుత్వ ఫోన్ కాల్స్ కు మంచి రెస్పాన్స్ ఇవ్వాలని గ్రామ ప్రజలకు తెరపడమైనది.ఈ కార్యక్రమం లో హాలహరివి పంచాయతీ కార్యదర్శి సుజాత, డిజిటల్ అసిస్టెంట్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## లబ్దిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

జిల్లాలో ఏప్రిల్ మాసంలో 2,35,692 మందికి రూ.104.18 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**ఎమ్మిగనూరు ప్రతినిధి ఏప్రిల్ 01ప్రజా జ్యోతి ):** లబ్దిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 35 వేల 692 మంది లబ్దిదారులకు రూ.104.18 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా గోనెగండ్ల మండలంలోని కైరవాడి గ్రామంలో అయ్యమ్మ కు వృద్ధాప్య పెన్షన్, నాగలక్ష్మి, రంగమ్మ లకు వితంతువు పెన్షన్, బోయ చిన్న సోమన్న, శ్రీ నిత్య, రహేలమ్మ లకు వైకల్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో, వికలాంగులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడుతూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని కలెక్టర్ ఆరా తీశారు. నాగలక్ష్మి కి వితంతువు పెన్షన్ అందచేస్తున్న సమయంలో కేవలం వ్యవసాయం మాత్రమే చేయడం కాకుండా పాడి పశువులను కూడా పెంచుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి కి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, గోనెగండ్ల తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ మణి మంజరి, తదితరులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**ఎమ్మిగనూరు గోనెగండ్ల ఏప్రిల్ 01:** మండల కేంద్రంలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, నీటి సామర్థ్యం పెంపు పనుల పురోగతి, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి అధికారులతో ఆరా తీశారు.గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు సంబంధించి కోడుమూరు నియోజకవర్గంలో కెనాల్స్ లైనింగ్,ఇతర మరమ్మతులకు రూ.2.66 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదించారని కలెక్టర్ తెలిపారు.ఎక్కడెక్కడ ఈ పనులు చేపట్టాలి అనే అంశంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఇరిగేషన్ అధికారులు బాగా పని చేసి రైతులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల తహసీల్దార్ రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం...



**చింతూరు ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలు మేరకు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల ప్రకారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ల పంపిణీ చేశారు.బుధవారం చింతూరు సచివాలయం, నిమ్మలగూడెం,శబరీ ఒడ్డు,వేగితోట(బండారిగూడెం), పోతనపల్లి, రత్నపురం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసాస పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పెన్షన్ దారులు, వికలాంగులు, వృద్ధులు వితంతువులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జీ ఓబిలినేని నర్సింహారావు, షేక్ జానీ,కట్ట శంకర్ వైస్ ప్రెసిడెంట్ పొదిలి రామారావు యూనిట్ ఇంచార్జి సచివాలయం ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సుల ముమ్మర తనిఖీలు



**చింతూరు ఏప్రిల్, 1ప్రజాజ్యోతి** రాష్ట్రంలోలో జరుగుతున్న బస్ లలో అగ్ని ప్రమాదాలు, ఆక్సిడెంట్లు తరచూ జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బస్సుల స్పెషల్ డ్రైవ్ లో తనిఖీలో భాగంగా రవాణాశాఖ పోలీస్ శాఖ, అగ్నిమాపక ల సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు 3 శాఖల సిబ్బంది సమన్వయంతో బుధవారం తెల్లవారు జామున బస్ తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బండారు చెల్లారావు మాట్లాడుతూ రాష్టమంతటా బస్ ల స్పెషల్ డ్రైవ్ తనిఖీ జరుగుతుందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీ లో భాగంగా రవాణాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బస్ లు విస్తృతంగా తనిఖీ చేస్తున్న ట్లు తెలిపారు., ప్రతి బస్సులో ఎమర్జెన్సీ డోర్, ఎమర్జెన్సీ విండో, ఫైర్ ఎగ్జిఇష్టర్ తప్పనిసరిగా వుండాలని తనిఖీ చేసి లేని బస్సులకు తగిన విధమైన చలానాలను విధించడం జరిగిందన్నారు.వాహన ప్రయాణం లో ప్రయాణికుల భద్రత చాలా ముఖ్యమని, ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించవలసింది గా వాహన డ్రైవర్స్ ను హెచ్చరించడం జరిగిందన్నారు.

# గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి



గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): కార్మికుల ను కట్టు బానిసలుగా చేయడాని వ్యతి రేకిస్తూ ఏప్రిల్ 1 ని బ్లాక్ డే గా పాటిస్తూ, గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరిం చాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను ఏప్రిల్ 1 నుండి అమలులోకి తీసుకొని రావ డాని వ్యతిరేకిస్తూ వాటిని రద్దుపరిచి, కార్మికులు పోరాడి సాధిం చుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామ్ దాస్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీ లకు పెట్టుబడి దారులకు బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరు గుతున్నది. వీటి వలన కార్మికులు పోరాడే సాధించు కున్న హక్కులు, సౌకర్యాలు నిర్వీర్యం కావడం కార్మికులు సమ్మె చెయ్యాలంటే యాజ మాన్యానికి 40 రోజులు ముందు నోటీసు ఇచ్చి వారు అంగీకరిస్తేనే సమ్మె చేయాలి లేకపోతే కార్మికుల మీద కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉండడం, ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానాన్ని తీసుకురా వడం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటి కార్మికులకు రావా లంటే యాజమాన్యాల దయా దక్షణ మీద ఆధారపడడం, యూనియన్ పెట్టుకోవాలంటే మెజార్టీ కార్మికులు అంగీకరిస్తే నే యూనియన్ పెట్టుకునే పరిస్థితి ఉండడం, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండా లేబర్ కోడ్ల అడ్డుకోవడం జరు గుతుంది. దుర్మార్గంగా లేబర్ కోడ్ల ఉండడం వలన కార్మికుల భవిష్యత్తు యాజమాన్యాల దగ్గర కట్టు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నది. అందువల్లనే దేశవ్యాప్తంగా కార్మికులు లేబ ర్ కోడ్లకు వ్యతిరేకంగా ఆందోళ న, నిరసన, సమ్మె కార్యక్రమా లు 50 కోట్ల మంది కార్మికులు తమ నిరసనని తెలపడం జరుగుతున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను రద్దు పరచి మరల గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి , జిలాన్, సత్తార్, కమిటీ సభ్యులు భాష, చంద్ర, వసికేరి పిడిఎస్యు నియోజవర్గం కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# గురుకుల పాఠశాలలో విషాదం







**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం లో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం చింతాడ పూజిత (12) మృతి చెందింది. పోలీసుల సమాచారం మేరకు కోటబొమ్మాళి మండలం హట్కో కాలనీ చెందిన చింతల సింహాద్రి తల్లి చింతల కొత్తమ్మల అమ్మాయి. తండ్రి సింహాద్రి కారు డ్రైవింగ్ చేస్తూ జీవనోపాధి చేస్తున్నారని గత మూడు సంవత్సరాల క్రితం 5వ తరగతిలో పాతపట్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాయిన్ చేశారని బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు భోజనానికి మూడవ అంతస్తు నుంచి కిందకి దిగుతూ జారిపడి తలకి, కాళ్లకు తీవ్ర గాయాలయి రక్తస్రావం జరుగుతుండటంతో వెంటనే పాఠశాల సిబ్బంది స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించగా అప్పటికే పూజిత మృతి చెందిందని తెలిపారని అయితే అమ్మాయి జారిపడిందా లేదా ఎవరైనా విద్యార్థులు చూసుకుంటూ పడిపోయిందనే నేపథ్యంలో విచారణ చేపడుతున్నామని ఎస్పై కే మధుసూదన్ రావు తెలిపారు. తండ్రి సింహాద్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపరుస్తున్నామని ఎస్ఐ తెలిపారు. పాతపట్నం సామాజిక ఆసుపత్రిలో పంచనామా ముగించి పూజిత మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పై తెలిపారు. ఉచిత మృతదేహం వద్ద తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా ఏడుస్తున్నారు.పూజిత కుటుంబ సభ్యులు మాత్రం పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి,సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే మా అమ్మాయి చనిపోయిందని, సంఘటన జరిగిన వెంటనే వారెవరు సంఘటన స్థలాన్ని వద్దకు రాలేదని మెట్లు కూడా అంత సౌకర్యంగా లేవని ఈరోజు మా అమ్మాయికి జరిగిన అన్యాయం మరి ఎ విద్యార్థులకు జరగకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం విరిపై చర్యలు తీసుకోవాలని పూజిత తల్లిదండ్రులు కోరారు. గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఎన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న స్థానిక ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్, సంబంధిత అధికారులు దీని పట్ల విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# లింగంపల్లిలో ఆధ్యాత్మిక వెల్లువ.....
# వైభవంగా అమ్మవార్ల కుంభోత్సవం





**భక్తిశ్రద్ధలతో కొల్హాపురమ్మ గ్రామ దేవర ఉత్సవం...........**

**హోళగుంద, ఏప్రిల్ 1,ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గ్రామ దేవతల పండుగ (గ్రామ దేవర) బుధవారం కన్నులపండువగా జరిగింది.గ్రామ దేవతలు శ్రీ కొల్లాపూరమ్మ దేవి, కుంభోత్సవ కార్యక్రమం అశేష భక్తజనవాహని మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.దేవర ఉత్సవం సందర్భంగా లింగంపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించింది.దేవర ఉత్సవాల సందర్భంగా ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన కుంభోత్సవంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.స్థానిక గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ దేవర ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాపట్లలో హెల్మెట్ నిబంధనలు కఠినం




**అవగాహన ర్యాలీలో జిల్లా ఎస్పీ**

**బాపట్ల ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు ప్రారంభమయ్యాయి. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేస్తూ శిరో రక్ష – ప్రాణ రక్ష అనే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రారంభించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో గురువారం భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ స్వయంగా హెల్మెట్ ధరించి పాల్గొని ప్రజలకు సందేశం ఇచ్చారు. డిపిఓ నుంచి ప్రారంభమైన ర్యాలీ చీలి రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్, గడియార స్తంభం మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి జిల్లా కేంద్రంలో హెల్మెట్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ముందుగా హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధికంగా తల కు గాయాల వల్లే మరణాలు సంభవిస్తున్నాయని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని ఎస్పీ తెలిపారు. త్వరలో నో హెల్మెట్ – నో ఫ్యూయల్ కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కే.పరంధామారెడ్డి, బాపట్ల ఎంవిఐ డి.వి.రంగారావు, బాపట్ల టౌన్, రూరల్ స్టేషన్, రూరల్ సర్కిల్ సిఐలు, రాంబాబు, ప్రభాకర్, హరికృష్ణ, ఎస్సై 2 ఇన్స్పెక్టర్ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు 150 మంది పోలీస్ సిబ్బంది పోలీస్ అధికారులు, 150 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా అవ్వ తాతల పింఛన్ పామిడి మండలం 13వార్డు నందు ఇంటింటికి వెళ్లి ఇవ్వడం జరిగినది



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు 01-04-2026 తేది రోజున చేపట్టిన అవ్వ తాతల పెన్షన్ ను లిగుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ లియువనేత గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో ఈరోజు ఎన్టీఆర్ భరోసా అవ్వ తాతల పెన్షన్ పామిడి పట్టణం 13వ వార్డ్ నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది, ఈ కార్యక్రమం లో మాజీ టౌన్ ప్రధాన కార్యదర్శి పశువులు శ్రీరాములు మరియు 13 వార్డు బూత్ కో కన్వీనర్ భాస్కర్ గౌడ్ మరియు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపించడం జరిగినది..

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్.**



**నందవరం, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కదుబురి, పంచాయతి సెక్రటరీ రవి,ఎంపిఈఓ ప్రశాంతి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపాలిటీ 1వ వార్డులో మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్ని అవ్వ తాతల,వృద్ధుల, వికలాంగుల ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వ పెన్షన్లను స్వయంగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా వృద్ధు లకు, వితంతువులకు ?4,000, వికలాంగులకు ?6,000, దయాలసిస్ పేషెంట్లకు ?10,000,పూర్తిగా మంచానికే పరిమి తమైన వారికి ?15,000 చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు అభివృ ద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్న గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి ప్రజలు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికి అండగా నిల వాలని, మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపుని చ్చారు. పండగ పండగ పింఛన్ల పండగ” అంటూ నినాదాలు చేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం నాయకత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్, ఒకటవ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్, మరి కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.ం

## కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ గా సింగసాని రవీంద్రనాథ్



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్గా ఇటీవల ఎన్నికైన సింగసాని రవీంద్ర నాద్ కు బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి చెల్లుబోయిన గంగన్న యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంజికుంట పుల్లయ్య గౌరవ సల హాదారులు గడి పుల్లం రాజు, ఎస్ ధనుంజయ రావు, ఉపాధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, కాడి ఆనందరావు, అన్నపురెడ్డి లక్ష్మిరెడ్డి, సి వి ప్రసాద్, రామ సుబ్బయ్య, ఎస్ సుందర రాణి, వాకమల్ల రాఘవరెడ్డి,, ముల్లపాటి పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శి తోట చెన్నారాయుడు, వాకారామయ్య హేమలత, ఉప కోశాధికారి కొప్పు శ్రీరాములు తోపాటు పలువురు ఆధ్వర్యంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ సింగసాని రవీంద్రనాథ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు, ఈ కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# అనంతగిరి విద్యాశాఖను నాడు. నేడు నిధులు. నిర్మాణాల వివరాలు కోరిన అరకు ఎమ్మెల్యే రేగ మత్స్య లింగం.

**అనంతగిరి మండలం. ఏప్రిల్ 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగమత్స్య లింగం బుధవారం నాడు అనంతగిరి మండల కేంద్రంలో స్థానిక ప్రజల సంఘాల నాయకులతో ముచ్చటించి అనేక వివరాలు అడిగి తెలుసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి కేంద్రాన్ని బుధవారం నాడుపరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజా సంఘాల నాయకులతో కలిసి అనేక వివరాలు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన కాఫీ రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిరియాల నిచ్చన్లు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అనంతగిరి గ్రామపంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ జన్ని గుండు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కోరారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారికిఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే రైతులకు నిచ్చెనలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వైయస్సార్ ప్రభుత్వంలో మంజూరైన నాడు. నేడు నిధులు. నిర్మాణాల విషయములో అనేక అవకతవకులు జరిగాయని సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో నాడు నేడు నిధులు. నిర్మాణాల సమాచారం తక్షణం అందజేయాలని అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీని కోరారు. నాడు.నేడు నిధులు దుర్వినియం జరిగితే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొత్తవలస గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు సద్వినియోగం కాలేదని పూర్తిగా దుర్వినియోగం అయ్యాయని వసతి గృహ భవనాలు పరిస్థితి చూస్తే నిధులు ఎంత మేర ఉపయోగించారో అర్థమవుతుందని ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. రాజీ లేకుండా విచారణ జరిపితే విద్యాలయాల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎంత మేర దుర్వినియోగము చేశా రో ప్రజలకు అర్థమవుతుందనిప్రతి నిధులు చెబుతున్నారు. ఎమ్మెల్యే వెంట మండల వైయస్సార్ నాయకుడు రేగబోయినస్వామి తదితరులు ఉన్నారు



# పేదల ఆర్థిక భరోసాకు ఎన్టీఆర్ భరోసా

- పార్టీలకు అతీతంగా ఫించన్లు పంపిణీ
- పేద ప్రజల సంక్షేమమే కూటమి ధ్యేయం
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ ,ప్రజాజ్యోతి న్యూస్:** కులం ,మతం ,వర్గం ,ప్రాంతీయ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర నాగవంగ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57 వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట నందు ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు పెన్షన్‌ను స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పించే కీలక పథకం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కబీర్ ఎన్ అపలనాయుడు , మచ్చ ఇమాన్యువల్ దేవర సత్యన్నారాయణ నంబాక శివ ,ఈశ్వరి ,రేణుక సరోజినీ కుమారి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ములకలపెంట గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వం డిమాండ్

**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా నుండి ములకలపెంట గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని ములకలపెంట గ్రామంలో సిపిఐ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ రాష్ట్ర సభ్యులు బి గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు బి మహేష్, సిపిఐ మండల, సహాయ రాము రాయల్, రామాంజనే యులు, సిపిఐ జనతాదళ్ రాష్ట్ర నాయకులు మురళి, రైతు కార్మిక సంఘం నాయకు లు దేవేంద్ర, ఏఐటీయూసీ సురేష్, సిపిఐ నాయకులు మల్లయ్య, పుల్లయ్య, ఉన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ మొలకలపెంట గ్రామంలో తీవ్రమైన మంచినీటి కొరత, నీటిలో కలుషితం, ఫ్లోరైడ్ ఉందని గ్రామస్తులు తెలిపి నారు. ఆ గ్రామాన్ని సిపిఐ బృందం సందర్శించడం జరిగింది. గ్రామస్తులు, ఎంపీ డీవో మాట్లాడిన సిపిఐ బృందం. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుషిత నీరే కాదు ఫ్లోరైడ్ వాటర్ వస్తుంది అలాగే నీరు కలుషితం అవు తున్నాయని అందువలన కొంగనపల్లి గ్రామం నుంచి పైప్ లైన్ కొరకు 33 లక్షలు టెండర్ కూడా పిలిచామని ఎంపీడీవో తెలిపారునీ అన్నారు. గుంతక ల్ నియోజకవర్గానికి ఆయక ట్టు ఇవ్వలేదని హంద్రీనీవా కాలువ ద్వారా 3800 క్యూసె క్కుల నీరు ప్రవహిస్తున్నా యని ఈ గ్రామానికి మూడు నాలుగు కిలోమీటర్లు దూరం మాత్రమే ఉందని ఆ కాలువ నుండి ఈ గ్రామానికి పైప్లైన్ ద్వారా నీరు సరఫరా చేయొ చ్చని అన్నారు. ఈ గ్రామానికే కాదు దోసలోడికి గ్రామం మొలకలపెంట తండా, ముల కలపెంట, కొంగనపల్లి, శంకర్ బండ గ్రామాలకు నీరు అందిం చే అవకాశం ఉందని అలాగే చెక్ డ్యాములు చెరువులు, కుంటలు ఇంకా ఏవైతే ఉన్నా యో పైప్ లైన్ ద్వారా అందిం చని ఈ నీరు వస్తే పశువులకు త్రాగడానికి నీరు ఉంటుంది. వ్యవసాయం చేసుకోవచ్చు భూగర్భ జలాలు కు ఉపయో గపడుతుందని బోర్లు రీఛార్జ్ అవుతాయని అన్నారు. ఉరవకొండ కు పీఏబీఆర్ నుండి పైప్లైన్ వేసి నీరు అందిస్తున్నారని గుర్తు చేశారు. మరి ఇక్కడ మూడు నాలుగు కిలోమీటర్లు లో పైప్ లైన్ వేసి ఈ గ్రామాలకు నీరు ఇవ్వచ్చని ఈ ప్రాంతంలో పైప్లైన్ వేసి నీరు ఇస్తే గ్రామా లు సుభిక్షంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం అనుకుం టే చిన్న పని ఇది ప్రతిసారి గ్రామాలకు 50 లక్షల రూపా యలు ఖర్చుపెట్టి బోర్లు వేసి చెడిపోతూ ఉంటాయని ప్రతి సారి రిపేర్లకే డబ్బులు ఖర్చు అవుతాయని అన్నారు. అందుకే హంద్రీనీవా ద్వారా ఒక్కసారి ఖర్చు పెట్టి పైప్ లైన్ వేస్తే ఆ గ్రామంలో సమస్య ఉండదని అన్నారు. అందుకే ఏడో తారీఖు హంద్రీనీవా డి ఈ శ్రీనివాస్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ను అలాగే ఎమ్మెల్యే వచ్చి గ్రామాన్ని సందర్శిస్తారని అప్పుడు నివేదిక తయారు చేసి ఇస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని అన్నారు. సిపిఐ గా మేము అడుగుతున్నది ప్రజలకు తాగునీరు పశు వులకు తాగునీరు వ్యవసా యశీ చేసుకోవడానికి వీలుగా ఉంటుందినీ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే గ్రామాల్లో ప్రజలను కలుపు కొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# వసతి గృహాలలో ఉండే విద్యార్థుల సంరక్షణ పట్ల తగు బాధ్యత వహించాలి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఏప్రియల్ 1.** ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ విద్యార్థుల సంరక్షణ పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లు తగు బాధ్యత వహించాలని పోడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి సుప్రజ సూచించారు. పోడూరు మండలం జిన్నూరు లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ను సందర్శించిన వైద్యాధికారి డి సుప్రజ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత ప్రభుత్వం సూచించిన ఆహారం మెనూ, విద్యార్థుల రోజు వారి కార్యక్రమాలు పై నిఘా వంటి వాటిని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లు చూడాలని అన్నారు. వసతి గృహం లో త్రాగు నీరు పరిశుభ్రంగా ఉండాలని, ఆహారం వండే వంట మనుషులు పరిశుభ్రత పాటించాలన్నారు. అనారోగ్యం లేకుండా ఆరోగ్యం గా ఉండి ఆహారం తయారీకి ఉపయోగించే వంట సామాగ్రిని పరిశుభ్రత గా ఉంచి ప్రతి వంట సామాగ్రి పై మూతలు ఉంచి వేడి వేడి గా ఆహారం ను అందించాలని సూచించారు. కూరల తయారీకి తాజా కాయగూరలు ఉపయోగించాలన్నారు. విద్యార్థిని లు ఉపయోగించే టాయిలెట్స్ పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రజ సూచించారు. వసతి గృహాలు లోపలికి ఎలుకలు, పాములు, కుక్కలు, రాకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు సూచించారు. అనంతరం మండలం లో ఉన్న వసతి గృహాలును వైద్యాధికారి డి సుప్రజ పశు వైద్యాధికారి ఎస్.మహేష్ కుమార్, డిప్యూటి ఎంపీడిఓ నాగిరెడ్డిలు సందర్శించి పలు సూచనలు చేసారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరిస్తే మూల్యం చెల్లించక తప్పదు

## -పిఆర్సీ అమలులో జాప్యాన్ని ఒప్పుకోం.

## -రిలే దీక్షలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరిక.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం కడప కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్. జాబీర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. అధికారం చేపట్టిన ఆరు మాసాలలోగా చెల్లిస్తా మన్న ఆర్థిక బకాయిలు, రెండేళ్లయినా పూర్తి చెల్లింపులకు నోచుకోలేదన్నారు. కేవలం 9,500 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించి, ఉద్యోగుల బకాయిలన్నింటిని చెల్లించినట్లు సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రకటన చేయడం ఉద్యోగులను వంచించడమేర న్నారు. ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఉద్యమాలు చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు, అవసరమైతే సెక్రటేరియట్ ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు. ఏపీ జెఎసి జిల్లా చైర్మన్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది మేరకు ఆర్థిక బకాయిల్ని చెల్లించినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం తగదన్నారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యం అన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, అధికారపక్షంలోకి రాగానే మరోర కంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు గద్దెనెక్కగానే ఉద్యోగుల సమస్యలను విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. సకాలంలో డిఏలు చెల్లించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో ప్రశ్నించిన కూటమి పెద్దలు నేడు మూడు డిఏ లను పెండింగ్లో ఉంచడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న కూటమి నేతలు ఆ వైపుగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమన్నారు. కరోనా మహమ్మారి తో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఉన్న వైఖరిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులు లేవన్నారు. ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు చెల్లని రూకలా ఉన్నాయన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.మనోహర్, ఎల్ఐసి డివిజన్ కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు బి.రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం సాగిస్తున్న యుటిఎఫ్ దీక్షలకు తాము పూర్తి సంఘీభావం, మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు ఆగ్రహిస్తే ఏమి జరిగిందో పాలకులకు తెలియనిది కాదన్నారు. తక్షణమే స్పందించి సంఘాల నాయకులను చర్చలకు పిలిపించి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. ఏపీ జెఎసి, ఏపీ ఎన్జీవో, పెన్షనర్స్ అసోసియేషన్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, ట్రెజరీ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం, జన విజ్ఞాన వేదిక తదితర సంఘాల నాయకులు దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.150 మంది ఉపాధ్యాయులు దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శైలేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఏపీ ఎన్జీవో నాయకులు కె.చిన్నయ్య, పద్మనాభరావు యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, పి.వెంకటసుబ్బయ్య, కె.మురళీకృష్ణ, కె.సుధాకర్, జి.గోపీనాథ్, కంబగిరి, సి.వి.రమణమూర్తి, జె.సుబ్బారెడ్డి ఎం.శ్రీనివాసులు, సి.సుదర్శన్, డి.సుబ్బారావు, ఎ.వీరనారాయణ ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, చెరుకూరి శ్రీనివాసులు, ఎ.డి.దేవదత్తం, జి.చెంగల్ రాజు, బి.లక్ష్మీ ప్రసన్న, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.ప్రభాకర్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ గణపతి, శ్రీ ఉమా భోగ మల్లేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ, శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమత్, నవగ్రహ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బీసీ ఇందిరా రెడ్డి దంపతులు



**బనగానపల్లె ఎప్రిల్ =01 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు మండలం చెర్లోపల్లె గ్రామంలో శ్రీ గణపతి.శ్రీ ఉమా భోగమల్లేశ్వర.శ్రీ లక్ష్మీచెన్నకేశవ.శ్రీ సీతారామ.లక్ష్మణ.హనుమంత్ నవగ్రహ.ధ్వజ.శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బీసీ ఇందిరారెడ్డి దంపతులు పాల్గోన్నారు ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రి దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికిన భక్తులు, స్థానిక ప్రజలు, చిన్నారులు భక్తుల అందరితో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అనంతరం అర్చకులు నుంచి వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మంత్రి దంపతులు

# బనగానపల్లి నియోజకవర్గంలో రూ. 1.53 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




**బనగానపల్లె ఎప్రిల్ =01 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజవర్గంలోని అవుకు మండలం చెర్లోపల్లి గ్రామంలోని ఎస్సీ బీసీ కాలనీలలో రూ.35 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు పక్కా డ్రైన్లను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనంతరం రూ. 40 లక్షలతో స్థానిక ఆర్ బి రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించిన మంత్రి ఈ సందర్భంగా చెర్లోపల్లి గ్రామానికి చెందిన విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు నేడు బనగానపల్లి నియోజకవర్గంలో సంగపట్నం, చేర్లోపల్లి గ్రామాల్లో దాదాపు రూ. 1.53 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

# పునర్ విభజనకు ముందే కుల గణన జరగాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో స్థానిక సమస్థల ఎన్నికలు , సార్వత్రి క ఎన్నికలకు ముందే పునరవిభజనకు ముందే కుల గణ. జరగాలని తెలంగాణ, బీహార్ తరహాలో ఏపీ లోను తక్షణమే చేపట్టాలని. భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ డిమాండ్ చేసారు ఈ సందర్భంగా బుధవారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయ కుల బిసి ప్రతినిధులతో రామరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. రాబోయే స్థానికసంస్థలలో బిసిలకు జనాబా ప్రాతిపదికన. వార్డ్ మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ,. మున్సిపల్ కౌన్సిలర్ చైర్మన్, కార్పొరేటర్ మేయర్ వంటి ఆ పదవుల ల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లు యువత. ప్రాధాన్యతను పెంచాలని డిమాండ్ చేసారు కూటమి ప్రభుత్వం (చంద్రబాబు) బిసి ల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం కుల గణ పై ఎందుకు వెనుకాడుతుందని వారు ప్రశ్నించారు రాష్ట్రంలో మా ప్రభుత్వమే బిసి లకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పడం అర్బటం తప్ప ఆచరణలో సూన్యం అని వారన్నారు బిసి ల విద్యార్థుల యువకులకు ఉద్యోగ అవకాశాలు పరిశ్రమలో వాటాలు ఈ రెండు సంవత్సరాలలో ఏ మాత్రం కల్పించారో వారు. సమాధానం చెప్పాలని వారన్నారు రాష్ట్రంలో స్కాలర్ షిప్ అందుకునే విద్యార్థుల్లో బిసి లు కూడా 30% నుండి 40% వరకు వున్నారని అయితే 6400 కోట్ల రియాంబర్స్ మెంటు ఇవ్వాల్సిన ప్రభుత్వం. 1200 కోట్ల రూపాయలు విడుదల చేసాము అని పత్రికల్లో తప్ప ఇప్పటికి. యాజమాన్యం అకౌంట్స్ లల్లో జామకాలేదని వారన్నారు అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా వెనుక బడిన తరగతుల సంక్షేమం బిసి వసతి గృహలల్లో కాస్మోటిక్ మెస్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని. నేటికీ విడుదల కాక పోవడం బిసి విద్యార్థుల కు అన్యాయం చేయడం కాదా. అని. ప్రశ్నించారు. తక్షణమే బిసి. కార్పొషన్ లకు నిధులు కేటాయించి ఆయా రంగాలల్లో వున్నా బిసి లకు అభివృద్ధికి తొడ్పా దాలని కోరారు లేని పక్షంలో బిసి సంఘాలు అన్నింటిని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చెప్పడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు కె, జకరయ్య బి అనిల్ ఏరియా కార్యవర్గ సభ్యులు కె, బాబు, జయరామరాజు, చంద్రపాల్, నారాయణ, పట్టణ నాయకులు, రంతూ బాషా, గుర్రప్ప, శ్రీను మహబూబ్ బాషా, దైవదినం, సలీం తదితరులు పాల్గొన్నారు.

# బోట్ మాన్ ఇసుక ర్యాంపులు ఇప్పట్లో తెరుచుకునేనా..??

**జీవనోపాధి కోల్పోయిన పడవ కార్మికులు**

**ఇదే పరిస్థితి కొనసాగితే వర్షాకాలంలో ఇసుక కొరత ఏర్పడే అవకాశం**

**ఇసుక కొరతతో అవస్థలు పడుతున్న లారీ యజమానులు మరియు వినియోగదారులు**





**తాళ్లపూడి, ఏప్రియల్ 1, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న బోట్స్ మ్యాన్ సొసైటీ ఇసుక ర్యాంపులు నాయకుల మధ్య సఖ్యత లేక ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో ర్యాంపులు మూతపడి దాదాపు నెలరోజులు కావస్తున్న ఇప్పటికీ తెరచుకోలేదు. దీని ఫలితంగా పడవ కార్మికులు జీవనాధారం కోల్పోయి రోడ్డుపై పడిన కార్మిక కుటుంబాలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆదినుంచి కూటమిలో ఉన్న నాయకుల మధ్య సఖ్యత లేక ఓపెన్ చేసిన కొద్ది రోజులకే ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడంతో తరచూ నాయకుల కుమ్ములాటలో అధికారులకు తలనొప్పిగా మారడంతో మాకెందుకులే ఈ తలనొప్పి అనుకున్నారో ఏమో కానీ ర్యాంపులు ఇప్పటికి తెరుచుకోలేదు. అదే విధంగా రాబోయే వర్షాకాలానికి ఇసుక నిల్వలు చేయాల్సి ఉండగా రోజులు దగ్గర పడుతున్న ఇప్పటికే తెరుచుకోని ర్యాంపులు. ప్రస్తుతం ఇసుక సరఫరా సరిగా అందుబాటులో లేక లారీ యజమానులు వినియోగదారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉన్న అగ్ర నాయకులు స్పందించి సమస్యను పరిష్కరించి మరలా ఇసుక ర్యాంపులు తిరిగి ప్రారంభిస్తే పడవ కార్మికులతో పాటు అనేక మందికి జీవనోపాధి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## పోతురాజు సుబ్బన్న కుమారుడు భగీరథ దంపతులుచేతుల మీదుగా నిత్యాన్న ప్రసాద వితరణ



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీశ్రీలక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో పోతురాజు సుబ్బన్న కుమారుడు భగీరథ దంపతులుచేతుల మీదుగా నిత్యాన్న ప్రసాద వితరణ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ గుంతకల్లు మండలం కసాపురం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన ఆశ్రమం నందు బుధవారం కొండుపల్లి గ్రామం గుత్తి మండలం అనంతపురం జిల్లాచెందిన పోతురాజు సుబ్బన్న కుమారుడు భగీరథ వసుంధర దేవి దంపతులు శ్రీలక్ష్మీనారాయణ స్వామి అమ్మవారిని దర్శించి కుంకు మార్చన నిర్వహించరు. ఆలయ అర్చకులు అనంతరం భగీరథ వసుంధర దేవిచేతుల మీద నిత్యాన్నప్రసాద వితర ణ నిర్వహించడం జరిగింది ఆలయ అర్చకులు రాకేష్ స్వామి కేశవస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ 1న ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం వాళ్ల నాన్న సుబ్బన్న పేరు మీద నిర్వహించడం జరుగు తున్నది. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సంకల్ప సిద్ధి దేవస్థా నం ఈ దేవస్థానం నందు మనం అనుకున్న కోరికలు కచ్చితంగా నెరవేరుతాయి అని కోరిన కోరికలు తీర్చే దేవుడని అర్చకులు తెలిపారు. తలారి తేజ మాట్లాడుతూ అన్నదానం ఈరోజుకి 1150వరోజు అన్నదానం అంటేనే ఆకలితో ఉన్నవారికి అనాథలకు పేదలకు వికలాంగులకు అన్న వస్త్ర పోషకాలు మొదలైనవి లేని వారికి దానం చేస్తే దాని పాత్ర దానము అనబడును అన్నదానం అంటే మనతో ఏ సంబంధం లేని వారికి నిరుపేదలకు దరిద్ర నారాయ ణులు భగవంతునిగా భావిం చి చేసే మహత్కార్యము అన్నదానం భగీరథ మాట్లాడుతూ అన్నదానం జరిగే చోట భగవంతుడు పేదవారి రూపంలో దాల్చి వస్తాడని పురాణాల్లో తెలుస్తుంది ప్రేమతో అన్నం పెడితే వారికి దేహాత్మలోని పరమాత్మ సంతృప్తి చెంది వారు వేద ఆశీర్వచనాలు ఇవ్వలేకున్నా అంతకుమించి దీవిస్తారు మన పేరు వారికి తెలియకుండా వారంటారు ఏ తల్లిదండ్రులు కన్న బిడ్డ మా అయ్యా మా దొర మా దేవుడు కడుపునిండా అన్నం పెట్టాడు ఆయన కడుపు చల్లగా ఉండు వాళ్ళ భార్య పిల్లలు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవిస్తారు అలాంటి పుణ్య దంపతులైన క్రీ!శే !తలారి పరుశురాముడు శకుంతల మ్మ పుత్రుడైన తలారి రామ్ చరణ్ తేజ నిత్యం నారాయ ణ సేవలో ఉంటున్న వీరికి ఆ భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుం టూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థా పకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ మల్లికార్జున స్వామి మురళి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు పట్టు వస్త్రాల పంపిణి.(తలంబ్రాల వస్త్రాలు)



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** శ్రీ విశ్వ విజ్ఞాన్ స్కూల్ ఎస్ ఎన్ పేట లోని సిద్దేశ్వర నగర్ లో పాఠశాల ప్రాంగణం నందు.ఏప్రిల్ మూడో తేదీ గుంతకల్ మండలం నాగసముద్రం గ్రామంలోని కదిరి నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగాగుంతకల్ మండలం నాగసముద్రం గ్రామంలోని కదిరి నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా శ్రీ సింగంశెట్టి విశ్వనాథ్ నాగమణి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సామూహిక ఉచిత వివాహాలకు సంబంధించిన వధూవరులకు తలంబ్రాలు వస్త్రాలు పట్టుబట్టలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సామూహిక వివాహాలకు సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్, డాక్టర్ పత్తి హిమబిందు దంపతులు ఒక జంటకు కళ్యాణ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకు డు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి వెంకట అఖిల్ నాయుడు వధూవ రుల తల్లిదండ్రులను ఉద్దేశిం చి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎప్పుడు ఇలాం టి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం 9 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న విశ్వనాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుర్రం సూర్య నారాయణ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ఉంటారని కొనియాడారు ఇది ఒక రాజకీయ నాయకుడు ప్రారంభిస్తే దానికి అంతరా యం లేకుండా నేటి వరకు కొనసాగిస్తున్న విశ్వనాథ్ సేవలు ఎంతో విశిష్టమైనవి అన్నారు పట్టణ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,జి ఎం మహేష్, నారాయణ రెడ్డి, మహిళా ముఖ్య నాయకురాలు వనగంది విజయలక్ష్మి, కదిరప్ప స్వామి దేవాలయం అర్చకులు పెద్ద కదిరప్ప స్వామి పాల్గొని ఈ సంవత్సరం 15 జంటలకు ఈ వివాహాలు జరుగుతుండగా కర్ణాటక నుండి రెండు జంటలు కడప కర్నూలు జిల్లాల నుంచి రెండు జంటలు మిగతా జంటలు అనంతపురం జిల్లాలోని గుంతకల్ పామిడి ఉరవకొండ వజ్రకరూరు మండలాల నుండి ఈ సామూహిక వివాహాల నిర్వహించు కొనుచున్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ప్రచారం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ ఏప్రిల్ 1** కడప చింతకొమ్మ దిన్నె మండలం లో శ్రీ పరాభవ నామ సంవత్సర శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని, వైఎస్సార్ కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం బయనపల్లె గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కడప కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు రచించిన "త్రైత సిద్ధాంత భగవద్గీత"తో పాటు 101 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను భక్తులకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రంథాలలోని ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు వివరించి, శ్రీరామ నవమి పర్వదినం విశిష్టతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా "శ్రీరామ" నామార్థాన్ని కూడా విశదీకరించారు. వారి వివరణ ప్రకారం, "శ్రీ అంటే మోక్షం, రా అంటే జన్మ లేకుండా నశించడం, మ అంటే జీవుడు. కాబట్టి 'శ్రీరామ' అంటే జీవుడు జన్మలేని వాడై దేవునిలో ఐక్యం కావడం" అని తెలిపారు. కృతయుగం నుంచే శ్రీరామ నామం ప్రాచుర్యంలో ఉందని, మోక్షాన్ని కోరే జ్ఞానజిజ్ఞాసులు ఈ నామాన్ని జపించేవారని వివరించారు. త్రేతాయుగంలో శ్రీరాముడి అవతారంతో ఆ నామానికి మరింత గొప్పతనం, ప్రాచుర్యం లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక--ప్రబోధ సేవాసమితి కడప కమిటీ అధ్యక్షుడు నవనీశ్వర్ రెడ్డి, సభ్యులు మణి, యల్లారెడ్డి, రామనాథం, వెంకటరమణ సదానందుడు, ఉత్తయ్య తదితరులు పాల్గొన్నారు.నవనీశ్వర్ రెడ్డి అధ్యక్షుడు, త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవాసమితి,ఇందూ జ్ఞాన వేదిక, కడప కమిటీ

## చేగొండపల్లిలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ

**లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**





**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామంలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గ్రామ వార్డు నెంబర్ 1లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉంది:**

ఈ సందర్భంగా జగదీశ్వరి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి వారికి స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. ప్రతి అర్హుడికి, ఎటువంటి ఇబ్బంది లేకుండా సరైన సమయానికి పెన్షన్ అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు.

**లబ్ధిదారుల హర్షం:**

పెంచిన పెన్షన్ మొత్తాన్ని నేరుగా తమ చేతుల్లో అందుకోవడం పట్ల వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు తమ జీవితాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్‌లతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమరావతికి 'చట్టబద్ధ' కిరీటం.. ప్రజా సంకల్పానికి దక్కిన చారిత్రాత్మక విజయం!

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల సౌధం, రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి చట్టబద్ధమైన రాజధానిగా లోక్‌సభ ఆమోదం పొందడంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టంపై రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గారు ఘాటుగా స్పందించారు.

**రైతుల రక్తం, మహిళల కన్నీరు.. నేడు విజయోత్సాహం!**

అమరావతి కోసం గత ఐదేళ్లుగా రైతులు, మహిళలు చేసిన పోరాటం సామాన్యమైనది కాదని జగదీశ్వరి గారు పేర్కొన్నారు. "అమరావతిని నాశనం చేయాలని చూసిన శక్తుల ముందు తలవంచకుండా, అవమానాలను భరిస్తూ రాజీలేని పోరాటం చేసిన రైతన్నల గుండె ధైర్యానికి దక్కిన గౌరవం ఇది. మహిళల కన్నీటికి చట్టబద్ధత రూపంలో న్యాయం జరిగింది," అని ఆమె ఉద్వేగంగా అన్నారు.

**విజనరీ చంద్రబాబు.. కూటమి పటిష్ట వ్యూహం!**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, అకుంఠిత దీక్ష వల్లే నేడు దేశంలోనే తొలి చట్టబద్ధ రాజధానిగా అమరావతి రికార్డు సృష్టించిందని ఆమె కొనియాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల త్రయం అత్యంత సమన్వయంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ ఘన విజయాన్ని సాకారం చేశారని వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**వైసీపీ అహంకారానికి వాకౌట్ నిదర్శనం!**

దేశమంతా అమరావతికి జై కొడుతుంటే, లోక్‌సభలో వైసీపీ సభ్యులు వాకౌట్ చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "వైసీపీ సభ్యుల తీరు ఆ పార్టీ అహంకారానికి, ఆంధ్ర ప్రజల పట్ల వారికున్న వ్యతిరేకతకు పరాకాష్ట. రాజధానిపై విషం చిమ్మడం తప్ప, అభివృద్ధిపై వారికి అవగాహన లేదని మరోసారి నిరూపించుకున్నారు," అని జగదీశ్వరి గారు ధ్వజమెత్తారు.

# మొరాయిస్తున్న జీపులతో పోలీసుల కుస్తీ

## ప్రత్తిపాడు,ఏలేశ్వరం పోలీసుల జీపుల దుస్థితి.. పోలీస్ కష్టాలు

## ప్రోటోకాల్ బందోబస్తులో ఉన్నప్పుడు మొరాయిస్తే పరిస్థితి ఏంటి...

## పాత వాహనాలు మార్చి కొత్త వాహనాలు ఇవ్వాలని ప్రజల డిమాండ్





**కాకినాడ జిల్లా ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో ప్రత్తిపాడు,కిర్లంపూడి మండలాల పోలీస్ వాహనాల పరిస్థితిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కిర్లంపూడి స్టేషన పోలీస్ వాహనం (జీపు కాకపోయినా) పరిస్థితి కూడా తరచూ షెడ్ కు వెళ్లవలసిన పరిస్థితి.విధుల్లో కీలక పాత్ర పోషించే పోలీస్ జీపులు పాడైపోయి,తరచుగా మోరాయిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రోటోకాల్ బందోబస్తు వంటి అత్యవసర విధులకు వెళ్తున్న సమయంలోనే వాహనాలు మధ్యలో ఆగిపోతే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారుతుందో అధికారులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.అత్యవసర సమయంలో స్పందించాల్సిన పోలీసులు వాహనాల సమస్యలతో ఇబ్బందులు పడటం ఆందోళన కలిగిస్తోంది.పోలీస్ శాఖ తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పాడైపోయిన వాహనాలతో విధులు నిర్వర్తించడం వల్ల భద్రతా వ్యవస్థపై ప్రభావం పడుతుందని అభిప్రాయపడుతున్నారు.వెంటనే పాత జీపులను మార్చి,కొత్త వాహనాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీస్ ఉన్నతాధికారులను కోరుతున్నారు

## చిన్నారుల విజ్ఞానాభివృద్ధికి బాలవనం రూపుదిద్దాలి: కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్‌పేట ప్రాంతంలో గుంటూరు రోడ్డు ఫ్లైఓవర్ కింద నిర్మిస్తున్న బాలవనం చిన్నారుల ఆడిపాడే ప్రదేశంగా మాత్రమే కాకుండా వారి విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు.బుధవారం బాలవనం నిర్మాణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాలవనం రూపకల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్నారులు సురక్షితంగా, సౌకర్యంగా ఆడుకునేలా ఆధునిక ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.అలాగే, వంతెన గోడలను విద్యా ప్రధానంగా మలచాలని, పాఠ్యాంశాలలోని ముఖ్య అంశాలను చిత్రరూపంలో చూపించాలని సూచించారు. ముఖ్యంగా భౌగోళిక శాస్త్రానికి సంబంధించిన మ్యాప్స్, ప్రకృతి దృశ్యాలు, శాస్త్రీయ అంశాలను చిత్రీకరించడం ద్వారా పిల్లల్లో ఆసక్తి పెంపొందించవచ్చన్నారు.వంతెన పిల్లర్ల వద్ద విశ్రాంతి కోసం సీటింగ్ సదుపాయాలు కల్పించాలని, మొత్తం ప్రాంగణం ఆహ్లాదకరంగా మారేందుకు పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటాలని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో మునిసిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోగంటి సత్యం ఆధ్వర్యంలో పలు చర్చి నిర్మాణాలకు ఆర్థిక విరాళాలు...!!



**జి.కొండూరు:( ఏప్రిల్ 01,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం (సత్యనా రాయణ)ఆధ్వర్యంలో ఆర్.సి.యం చర్చకు నిర్మాణముకు రెండు లక్షల పాతిక వేల రూపాయలు చర్చి నిర్మాణ మెటీరియల్ నిమిత్తం... ఆర్థిక చేయుత అందజేశారు. అలాగే ఇదే కవులూరు గ్రామంలో సి ఎస్ ఐ చర్చి నిర్మాణముకు మరొక రెండు లక్షల పాతిక వేల రూపాయలు ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా ఆర్.సి.యం చర్చి ఫాదర్ అలెగ్జాండర్ చర్చి భక్తులతో కలిసి కోగంటి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగానే ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం ఆర్.సి.యం సీఎస్ఐ చర్చి ప్రార్థన భక్తులతో ముచ్చటించారు. అలాగే జి.కొండూరు మండల పరిధిలోని కోడూరు గ్రామంలో యేసన్న మందిరం కు మరొక రెండు లక్షల పాతిక వేల రూపాయలు మెటీరియల్ రూపంలో ఆర్థిక చేయూత అందించారు. ఈ సందర్భంగా కోడూరు యేసన్న ప్రార్థన మందిరం ఫాదర్ మరియు భక్తులు కొగంటి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోగంటి సత్యం మాట్లాడుతూ తాను సంపాదించిన సంపాదనలో 20 శాతం పేదలకు, పలు దేవాలయాలకు చర్చలకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తాను అధికారంలో ఉన్న లేకుండా పేదల సంక్షేమ తన ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో పలు చర్చిల ఫాదర్లు,భక్తులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు లాభదాయకంగా మారుతున్న కొత్త మొక్కజొన్న పంట

**- ఎమ్మెల్యే ఏలూరి**



**పర్చూరు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మార్టూరు మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన నోవా-9144, నోవా-789 మొక్కజొన్న పంటలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట పెరుగుదల, దిగుబడులపై వివరాలు తెలుసుకున్నారు.రైతులు తెలిపిన ప్రకారం, ఈ జాతులు అకాల వర్షాలు, సాధారణ తెగుళ్లను సమర్థంగా తట్టుకుని మంచి పెరుగుదల చూపిస్తున్నాయి. పంటను పరిశీలించిన ఎమ్మెల్యే మొక్కల బలాన్ని, కంకుల పరిమాణాన్ని, గింజల నాణ్యతను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎకరానికి సుమారు 50--55 క్వింటాళ్ల దిగుబడి రావడం రైతులకు ఆశాజనకంగా మారిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ స్థాయి దిగుబడి రైతులకు మంచి ఆదాయం అందించే అవకాశముందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాణ్యమైన మరియు మెరుగైన జాతి విత్తనాలు వాడితే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని అన్నారు. శాస్త్రీయ విధానాలను అనుసరించి సాగు చేస్తే వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని సూచించారు.రైతులు కూడా ఈ జాతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ కాలంలో మంచి ఫలితం రావడం, వర్షాలకు తట్టుకునే సామర్థ్యం ఉండడం వల్ల నష్టాలు తగ్గాయని తెలిపారు. రాబోయే సీజన్‌లో ఈ జాతి సాగును మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదు

**- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ముఖ్యం**

**- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో కొరపాం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, శుభ్రత, మెనూ వంటి అంశాలను అధికారులు , సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కూన రవికుమార్ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన ఎంతో ఆప్యాయంగా పిల్లలతో కలిసిపోయి చదువు బోధన సదుపాయాలు కోసం పిల్లలతో చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు పట్ల ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.

## అమరావతిపై విషప్రచారం వద్దు మాజీ సీఎంపై పోలవరం ఎమ్మెల్యే ధ్వజం!





**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన శుభతరుణంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న రాజధానిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

**అసెంబ్లీకి రాకుండా బయట మాట్లాడడం ఏమిటి :**

రాజధాని నిర్మాణంపై ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాలే తప్ప, బయట ప్రెస్ మీట్లు పెట్టి ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని ఎమ్మెల్యే విమర్శించారు. సభకు హాజరుకాకుండా ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

**పరస్పర విరుద్ధ విధానాలు:**

ఒకవైపు రాజ్యాంగంలో రాజధాని అనే భావన లేదని చెబుతూనే, మరోవైపు మూడు రాజధానుల ముసుగులో రాజకీయ నాటకాలు ఆడటం జగన్ ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

**పవన్ కళ్యాణ్ పాలనపై ప్రశంసలు:**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, జాతీయ అవార్డులే దానికి నిదర్శనమని బాలరాజు కొనియాడారు. "అడవి తల్లి బాట" వంటి కార్యక్రమాలతో గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం:**

అమరావతి అభివృద్ధి వేగంగా జరుగుతుంటే ఓర్వలేక, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం ప్రెస్ మీట్ల కోసమే రాష్ట్రానికి వచ్చి వెళ్లే నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అభివృద్ధికి అడ్డుపడే వారిని ప్రజలు గమనిస్తున్నారని చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

## చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీలే పునాది : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మరుప్రోలువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా భవనం లోపల ఉన్న విద్యాపరమైన చిత్రాలు, వసతులను పరిశీలించిన ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి, వారితో ముచ్చటించారు. అంగన్‌వాడీ ప్రాంగణంలోని ప్లే గ్రౌండ్‌లో చిన్నారులతో కలిసి గడిపిన ఆయన, వారిని ఉత్సాహపరిచారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్‌వాడీలు బలమైన పునాది వంటివని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, చిన్నారులకు నాణ్యమైన పునాది విద్య అందించడంలో ఈ కేంద్రాలు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో గ్లోరియా, ఐసిడిసి పిడి రాధా మాధవి, సిడిపిఓ లక్ష్మీపార్వతి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సలీమా, సెక్టార్ సూపర్వైజర్ యన్ పద్మావతి, అంగన్వాడి సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైసిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యనమల కృష్ణుడు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని తుని నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత యనమల కృష్ణుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో భేటీ అయ్యారు. అలాగే వైసిపి నాయకులు పోల్నాటి శేషగిరిరావు కూడా మాజీ సీఎం వైఎస్ జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా విజయవాడ ఇంద్రకీ లాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని వారు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నేరుగా తాడేపల్లి చేరుకున్న నేతలు, జగన్మోహన్ రెడ్డితో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రసాదాన్ని, ఆశీస్సులను వారు అధినేతకు అందజేశారు. ?పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం సీనియర్ నాయకుల రాకతో పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది.

## ముద్దటమాగి గ్రామంలో 23న శ్రీ గోపాల కృష్ణ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన

**మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆహ్వానించిన టీడీపీ యువ నాయకుడు తిమ్మారెడ్డి**



**హోళగుంద, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి న్యూస్-** మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో ఈ నెల 23 న అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ గోపాల కృష్ణ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను టీడీపీ యువ నాయకుడు తిమ్మారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తిమ్మారెడ్డి తెలిపారు.

## బాలలకు మంచి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్**



**బాపట్ల ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిల్లలకు నాణ్యమైన విద్య, సరైన పోషకాహారం అందిస్తేనే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. అమర్తలూరు మండలం మోపర్రు గ్రామంలో బుధవారం పర్యటించిన ఆయన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాలు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ పీడీకి ఆదేశించారు.గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి పాఠాలు అర్థమవుతున్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. చిన్నారులకు పోషకాహారం అందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద చేపట్టిన మురుగు కాల్వలు, రహదారులు, వీధిదీపాల పనులను పరిశీలించి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కొరతతో నిలిచిన పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గేదెల షెడ్లను పరిశీలించి పశుపోషకులతో మాట్లాడారు. అలాగే శ్రీనిధి రుణంతో జీవనం సాగిస్తున్న మహిళల స్థితిగతులను తెలుసుకొని వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, ఔషధాల లభ్యతపై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ శ్రీదేవి, డీఆర్డీఏ పీడీ బి.సింగయ్య, డీపీఓ ప్రభాకర్ రావు, మండల ప్రత్యేక అధికారి గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ నెహ్రూబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కవిటంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆచంట ఎమ్మెల్యే పితాని, జిల్లా కలెక్టర్ నాగరాణి**

**పాలకొల్లు. ప్రజా జ్యోతి ఏప్రియల్. 1.** అర్హులైన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కవిటంలో సచివాలయం వద్ద బుధవారం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉండటానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నదని అన్నారు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సుపరిపాలనను ప్రజలు చూస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు. మంచి ప్రభుత్వం పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూస్తున్నారని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. కవిటంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రోత్సాహంతో శివాలయం రాతి కట్టడంతో నిర్మాణం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో ఆచంట నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నద న్నారు. ఆచంట నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తమ వంతు చేయూత నిస్తున్నారన్నారు. గతంలో వైసీపీ నాయకుల మాటలు విని మోసపోయి వైసీపీని గెలిపించినందున రాష్ట్రం అభివృద్ధి సాధించాల్సింది పోయి 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. రాజధానిని ఎక్కడ నిర్మించాలో తెలియని గత ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించడమే కాకుండా ఈ మేరకు చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు ఇటువంటి మంచి కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరలా మరలా విజయం చేకూర్చాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్దిదారులకు ఉపయోగపడేటందుకు ప్రభుత్వము ప్రతినెల 1వ తేదీన వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లను నేరుగా ఇంటివద్ద అందజేస్తున్నదన్నారు. ఒకటవ తారీకు శెలవు రోజు అయిన ఎడల అంతకు ముందు రోజునే పింఛన్లు అందించడం జరుగుతున్నదని తెలిపారు. పింఛన్ సొమ్మును లబ్ధిదారులు తమ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు.



లబ్ధిదారుని పింఛను సొమ్మును కుటుంబ సభ్యులు ఎవరూ ఆశించవద్దని కలెక్టర్ నాగరాణి సూచించారు. ప్రభుత్వం పింఛన్లను పెంచి అందజేస్తున్నదని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, విద్యార్థులకు తల్లి వందనం పథకం లో రూ.15000 అందజేస్తున్నదని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఎంపీపీ సబ్బితి సుమంగళి ఆర్డిఓ దాసిరాజు తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ ఆచంట నియోజకవర్గం టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామ రాజు సోమేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుడిమెట్ల నరేంద్ర రెడ్డి కూటమి నాయకులు మేడపాటి గంగాధర రెడ్డి కర్రి శ్రీనివాస్ రెడ్డి దొమ్మేటి పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసరావు స్థానిక నాయకులు వివిధ శాఖల అధికారులు. సచివాలయ సిబ్బంది ఈ కథలో పాల్గొన్నారు.

# ఇది 'బీజేపీ లూట్ దివస్'

దేశంలో ఈరోజు నుంచి చాలా నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని, ఇది బీజేపీ లూట్ దివస్ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. భారత్ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు సర్వనాశనం చేయబట్టే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ఈ సంక్షోభ కాలంలో దేశంలోని సామాన్యులు ఊరట కోసం ఎదురు చూస్తుంటే, బీజేపీ సర్కారు మాత్రం ప్రజలను లూటీ చేయడంపై, దేశాన్ని దోపిడీ చేయడంపై పూర్తి ఫోకస్ పెట్టిందని ఆయన మండిపడ్డారు. ఈమేరకు బుధవారం రోజు ఖర్గే ఒక ట్వీట్ చేశారు. "దేశ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు నాశనం చేసిన పర్యవసానాన్ని ఇప్పుడు 140 కోట్ల మంది భారతీయులు భరిస్తున్నారు. ఈరోజు నుంచి పలు నిత్యావసరాలు, 900కుపైగా ఔషధాల ధరలు పెరగబోతున్నాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్య సంరక్షణ వ్యయాలు చుక్కలను అంటుతున్నాయి. గుండె జబ్బులు ఉన్న రోగులకు అమర్చే కరోనరీ స్టంట్ల ధరలూ పెరిగాయి. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఈ సిలిండర్ల సప్లై దారుణంగా తగ్గిపోయింది. దీంతో టీ రేటు, రోడ్డుపక్కన అమ్మే తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయాయి. ప్రత్యేకించి ప్రభుత్వ స్కూళ్లలో అమలుచేసే మధ్యాహ్న భోజన పథకంపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది. విమాన ఇంధనం ధర మరింత ప్రియం అవుతోంది. ఒకప్పుడు సామాన్య పౌరులూ విమానాల్లో ప్రయాణించేవారు. ఇప్పుడు విమాన ప్రయాణం అనేది ఖరీదైన విషయంగా మారిపోయింది. సాక్షాత్తూ ప్రభుత్వమే విమాన టికెట్ల ధరలపై పరిమితిని



ఎత్తేసింది. బిట్యుమెన్ ధరలూ 50 శాతం పెరిగాయి. ప్రజలు ఇప్పుడు మరింత ఎక్కువ టోల్ ట్యాక్స్‌ను చెల్లించాల్సి వస్తోంది. ఇది హైవేలపై దారుణమైన దోపిడీలా మారిపోయింది. స్పీడ్ పోస్ట్ ఛార్జీ సైతం 34 శాతం పెరిగింది. ప్లాస్టిక్ వస్తువులు, స్టీల్, సిరామిక్స్, రైతులు వినియోగించే పీవీసీ పైపుల ధరలూ పెరిగాయి. దేశ నిర్మాణ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది" అని ట్వీట్‌లో ఖర్గే ప్రస్తావించారు.

**లోక్‌సభ సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం : కాంగ్రెస్**

లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచే బిల్లును బలవంతంగా ఆమోదింపజేయాలని మోదీ సర్కారు భావిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దీనివల్ల దక్షిణ, ఈశాన్య, పశ్చిమ భారత్‌లలోని చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ ఆ ప్రతిపాదిత బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే, ప్రతీ రాష్ట్రంలోనూ లోక్‌సభ సీట్లు 50 శాతం మేర పెరుగుతాయన్నారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారని, ఆ బిల్లుపై అధికారిక ప్రకటన వెలువడ్డాక మరిన్ని రాష్ట్రాలూ వ్యతిరేకించే అవకాశం ఉంటుందని జైరాం రమేశ్ చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో సరిసమానంగా 50 శాతం చొప్పున లోక్‌సభ సీట్లను పెంచితే, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఈవిషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్యనున్న గ్యాప్ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచే ప్లాన్**

"ఉదాహరణకు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లు, తమిళనాడులో 39 సీట్లు ఉన్నాయి. కానీ ప్రతిపాదిత బిల్లు ప్రకారం యూపీలో సీట్ల సంఖ్య 120కి పెరుగుతుంది. ఇక ఇదే సమయంలో తమిళనాడులోని సీట్లు 59కే పరిమితం అవుతాయి. కేరళలో 20 నుంచి 30కి, బిహార్‌లో 40 నుంచి 60కి సీట్లు పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 66కు, ఉత్తరాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 200కు చేరుతుంది. దీనివల్ల తాత్కాలికంగా లోక్‌సభ సీట్ల నిష్పత్తి మారకపోవచ్చు. కానీ దీర్ఘకాలంలో చాలా ప్రతికూల పరిణామాలు కనిపిస్తాయి. ఇలాంటి బిల్లును మోదీ సర్కారు ఏకపక్షంగా తయారు చేయడం సరికాదు. చివరకు రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనిపైనా కూలంకశమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది" అని జైరాం రమేశ్ తెలిపారు.

# తమిళనాడులో కుల, మత హింసలేవీ లేవు

బీజేపీపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లాగా తమిళనాడులో కుల ఘర్షణలు, మత అల్లర్లు లాంటివి లేవని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే తమిళనాడులో శాంతి, భద్రత మెరుగ్గా ఉందన్నారు. బుధవారం తిరుచిరాపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' 'ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్న మూక దాడులు, మణిపుర్‌లో కొనసాగుతున్న అశాంతి తమిళనాడులో లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించే పరిస్థితులు ఇక్కడ లేవు. బీజేపీ సృష్టించాలనుకున్న కుట్రలను కూడా మేం అడ్డుకున్నాం. మా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో శాంతియుత వాతావరణం ఏర్పడింది.అందువల్ల పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నాయి. దీనికి మద్దతుగా మేం ఎన్నికల ప్రణాళిక, మేనిఫెస్టో విడుదల చేశాం. ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తాం. మేం చెప్పింది చేస్తాం, చేసినదే చెబుతాం. నేను కరుణానిధి కుమారుడిని' అని స్టాలిన్ తెలిపారు.

**అన్నాడీఎంకే, బీజేపీపై విమర్శలు**

గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న అన్నాడీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబాటుకు వెళ్లిందని విమర్శించారు. ఎడిప్పాడి కే పళనిస్వామి ప్రభుత్వం తన బంధువులకు కాంట్రాక్టులు ఇవ్వడానికే పనిచేసిందని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు సరైన నిధులు ఇవ్వలేదని అన్నారు. తిరుచిరాపల్లి జిల్లాలో గత ఐదేళ్లలో రూ.26,000 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలు చేశామని స్టాలిన్ తెలిపారు. మహిళల హక్కుల భృతి పథకం ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు అల్పాహార పథకం, నాన్ ముదల్వన్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో తిరుచిరాపల్లిలో క్లీన్ స్వీప్ సాధించినట్లు గుర్తుచేస్తూ, ఈసారి కూడా అదే విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.



**పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలి : ఉదయనిధి స్టాలిన్**

అటు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కే పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను డీఎంకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఉదయనిధి తెలిపారు. మహిళలకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం ఇప్పటికే అమల్లో ఉందని, తిరిగి అధికారంలోకి వస్తే దాన్ని రూ.2000కు పెంచుతామని చెప్పారు.

**విద్యార్థులకు పథకాల విస్తరణ**

ప్రస్తుతం 1 నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పథకాన్ని 8వ తరగతి వరకు విస్తరిస్తామని తెలిపారు. అదనంగా, గృహోపకరణాల కొనుగోలుకు రూ.8000 విలువైన కూపన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. విపక్ష విమర్శలకు సమాధానంగా, గతంలో పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇచ్చామని, ఇప్పుడు 10 లక్షల కాలేజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించామని పేర్కొన్నారు

**తమిళనాడు రాజకీయాలు**

కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే దశలో జరగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. ఈ ఎన్నికల్లో డీఎంకే మొత్తం 234 స్థానాల్లో 164 స్థానాలకు గానూ పోటీ చేయనుంది. మిగిలిన 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. అయితే, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి ప్రచారం జోరుగా సాగుతోంది. రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు. అధికార డీఎంకే మరోసారి తమ పార్టీని నిలబెట్టుకోవాలని యోచిస్తోంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకేను ఢీకొట్టేందుకు, అన్నా డీఎంకే, బీజేపీ సారథ్యంలోని విపక్ష కూటమి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవల రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి ఒంటరిగా బరిలోకి దిగారు.

## ప్రతి కార్మికుడు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఏఎల్ఓ లలిత కుమారి



**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోలవరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం. లలిత కుమారి పిలుపునిచ్చారు.బుధవారం జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో జై భీమ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ-శ్రమ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులకు కార్డులను అందజేశారు.

**సంక్షేమ బోర్డు ద్వారా లభించే ప్రయోజనాలు:**

ఈ సందర్భంగా లలిత కుమారి గారు మాట్లాడుతూ, మార్చి 1, 2026 నుండి సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు వెల్లడించారు. పెళ్ళి కానుక 40 వేల రూపాయలు, ప్రసవ కానుక 20 వేల రూపాయలు, సహజ మరణం 60 వేల రూపాయలు, మట్టి ఖర్చులు 20 వేల రూపాయలు పాత కార్డులు ఉన్న కార్మికులు వెంటనే రెన్యూవల్ చేయించుకోవాలని, కార్డులు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకుని సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం జై భీమ్ కార్మిక సంఘం ప్రెసిడెంట్ బి. వెంకటరమణ, కార్యదర్శి ముడియం రమేష్, సభ్యులు కొత్తపల్లి కుటుంబరావు, గుర్రాల వేణు, కొత్తపల్లి రవికుమార్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. కార్మికులందరూ లేబర్ ఆఫీసర్ ద్వారా తమ ఈ-శ్రమ కార్డులను పూర్తి చేసుకున్నారు.

## తాటియాకులగూడెంలో ఉపాధి హామీ పనులకు భూమి పూజ!





**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** తాటియాకులగూడెం గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న కొత్త పనులకు తాటియాకులగూడెం గ్రామంలో బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వనమా రాంబాబు గారు ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు మరియు చోడిశెట్టి ప్రసాద్ పాల్గొని, పనుల నాణ్యత విషయంలో తగిన సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులు బృందంగా ఏర్పడి పనుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు

దేశీయ విమాన ప్రయాణికులపై భారాన్ని తగ్గించేందుకు విమాన ఇంధన ధరలను పాక్షికంగానే పెంచేందుకు అనుమతించామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశీయ విమానయాన సంస్థలకు విమాన ఇంధన ధరల పెరుగుదలను 25 శాతానికే పరిమితం చేశామని తెలిపింది. బుధవారం కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి అసంగ్బ చౌబా ఈవివరాలను చెప్పారు. దేశీయ విమానయాన సర్వీసుల నిర్వహణ వ్యయాలు పెరగకుండా నిలువరించేందుకే ఈ చర్యను చేపట్టామన్నారు. సామాన్యులకూ విమాన సర్వీసులను అందుబాటులో ఉంచాలని, సరుకు రవాణా సాఫీగా సాగాలని ప్రభుత్వం కోరుకుంటోందని ఆయన తెలిపారు.

**భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా చమురు సప్లైలు : కేంద్రం**

భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా ముడి చమురు సప్లైలు ఉన్నాయని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. భారత చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) అన్నీ గరిష్ఠ కెపాసిటీతో పని చేస్తున్నాయని, దేశంలోని పెట్రోలు బంకుల్లో స్టాక్ అయిపోవడం అనేది ఎక్కడా జరగలేదని ఆమె తెలిపారు. 2 నెలల క్రితం 1 బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 70 డాలర్లేనని, ఇప్పుడా రేటు 100 డాలర్లు దాటిందని సుజాత శర్మ గుర్తుచేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా ముడి చమురు ధర పెరిగినా, దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలను ప్రభుత్వం పెంచలేదన్నారు. 2022 ఏప్రిల్ 6 నుంచి ఒక్కసారి కూడా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచకపోగా, 2024 మార్చిలో వాటి రేట్లను రూ.2 మేర తగ్గించారని ఆమె పేర్కొన్నారు. ఆ తగ్గిన రేట్లే ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల ఎఫెక్ట్ భారత ప్రజలపై పడకుండా చూసేందుకు ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. పెట్రోలు, డీజిల్ విక్రయాలపై చమురు మార్కెటింగ్ కంపెనీలకు జరుగుతున్న నష్టాన్ని కేంద్ర సర్కారే భరిస్తోందని సుజాత శర్మ పేర్కొన్నారు.

## 'ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు'

తన ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు జరిగాయంటూ టీవీకే అధినేత, దళపతి విజయ్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హోం శాఖ కార్యదర్శికి లేఖలు రాశారు. ఇది ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో సంచనలంగా మారింది. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం పెరంబూర్ నుంచి కొళత్తూర్‌కు వెళ్లే మార్గంలో జరిగిన ఉదంతం గురించి ఆయన లేఖలో వివరించారు. తన కాన్వాయ్ వెళ్లే మార్గంలో పోలీసు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ సరిగ్గా లేకపోవడం, ఫలితంగా తాను ప్రయాణించే కాన్వాయ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడం వంటి విషయాల గురించి లేఖలో ప్రస్తావించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తనకు్ కేటగిరీ భద్రతా కేటాయించిందని విజయ్ గుర్తు చేశారు. అయితే, ప్రోటోకాల్ ప్రకారమే తన ప్రయాణాన్ని కొనసాగించానని ఆయన తెలిపారు. అలాగే, తన ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే ప్రచారంలో పాల్గొన్నానని చెప్పుకొచ్చారు. పెరంబూర్‌లో ప్రచారం అనంతరం, కొళత్తూరు నియోజకవర్గంలోని తదుపరి ప్రచార వేదికకు బయలుదేరానని, ఆ సమయంలో తగినంత భద్రతా ఏర్పాటు లేకపోవడం వల్ల కాన్వాయ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని విజయ్ చెప్పుకొచ్చారు.

**జోక్యం చేసుకోవాలి!**

తమిళనాడు రాష్ట్ర పోలీసు యంత్రాంగం తన భద్రత విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విజయ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించాల్సి ఉందని, ఈ విషయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ర్యాలీతో సహా, బహిరంగ కార్యక్రమాల్లో తాను పాల్గొన్నప్పుడు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేసే విధంగా తమిళనాడు పోలీసులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, వ్యక్తుల రక్షణ కోసం ఉద్దేశించిన 'ఎల్లో బుక్'? మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో తన ఎన్నికల ప్రచారంలో ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా

# అందుకే తెలుగు సినిమాల్లో నటించడం లేదు మలయాళ స్టార్‌టొవినో థామస్



మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పళ్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో టొవినో థామస్, హీరోయిన్ కయదు లోహర్ మీడియాతో ముచ్చటించారు. హీరో టొవినో థామస్ మాట్లాడుతూ.. డిజో పళ్లిచట్టంబి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్ గా అనిపించింది. ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాం. ఆ తర్వాత నేను కమిట్ మూవీస్ ఫినిష్ చేశాను. డిజో కూడా జనగణమన సినిమాతో పాటు మరో మూవీ రూపొందించాడు. ఆ తర్వాత ఈ సినిమా వర్క్ ప్రారంభించాం. కొద్ది రోజుల తర్వాత ప్రొడ్యూసర్ మారారు. మేము వేరే ప్రొడ్యూసర్స్ ను ప్రాజెక్ట్ లోకి తీసుకున్నాం. ఈ కథ ప్రకారం హీరో బలంగా కనిపించాలి. విలన్స్ ను విసిరిపారేసేలా ఉండాలి. అందుకే వెయిట్ పెరిగాను. అప్పటిదాకా డైటింగ్ చేసే నేను ఈ చిత్రం కోసం డైటింగ్ పక్కనపెట్టాను. హెయిర్ స్టైల్, మీస కట్టుతో ఒక మంచి లుక్ లోకి మారాను. డిజోతో వర్క్ చేయడంలో ఎలాంటి ప్రెజర్ ఉండదు. సెట్ లో కూల్ గా వర్క్ చేసుకుంటూ వెళ్తాడు. ఆయనకు కోపం వస్తుందా అనేది కూడా తెలియదు. పళ్లిచట్టంబి సినిమా 50వ దశకంలో కేరళలో జరిగిన ఇన్సిడెంట్స్ స్ఫూర్తిగా ఫిక్షనల్ గా సాగే మూవీ. అప్పుడు సామాజికంగా ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటినే మూవీలో చూపించాం. అంతేకానీ ఆ పరిస్థితుల నేపథ్యాన్ని మా అభిప్రాయ కోణంలో చూపించలేదు. మీరు ఒక్కసారి సినిమా చూస్తే మూవీ సోల్ అర్థమవుతుంది. మా మూవీలో మానవత్వం ముఖ్యమనే పాయింట్ ను చూపిస్తున్నాం. నా వ్యక్తిగత అభిప్రాయంలో కూడా మనమంతా ఒక్కటే. ఎవరు తక్కువ, ఎవరు ఎక్కువ కాదు. పళ్లిచట్టంబి ఒక బ్యూటిఫుల్ ఎమోషనల్ ఫిలిం, ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది.



# ఆ అవకాశం ఇప్పటివరకూ రాలేదు మాళవికా నాయర్

"చిత్ర పరిశ్రమలో ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం పట్ల ఒక నటిగా హ్యాపీగా ఉన్నాను. అయితే సంతృప్తిగా లేను. నేను పూర్తి స్థాయిలో సంతృప్తి చెందే పాత్ర చేసే అవకాశం ఇప్పటివరకు రాలేదు. ఇంకా మంచి పాత్రలు చేయాలని కోరుకుంటున్నాను. అయితే 'బైకర్' సినిమాలో నటనకి ప్రాధాన్యం ఉన్న పాత్ర చేశాను. ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది" అని హీరోయిన్ మాళవికా నాయర్ చెప్పారు. శర్వానంద్, మాళవికా నాయర్ జోడీగా నటించిన చిత్రం 'బైకర్'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించారు. విక్రమ్ సమర్పణలో యూవీ క్రియేషన్స్‌పై వంశీ--ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా మాళవికా నాయర్ విలేకరులతో మాట్లాడుతూ-- "బైకర్' కథ మూడు టైమ్‌లైన్స్‌లో సాగుతుంది. నా పాత్ర కూడా ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. రేసింగ్ బ్యాక్‌డ్రాప్ సినిమా అయినప్పటికీ మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉన్నాయి. తండ్రీ కొడుకుల భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. ఈ సినిమా స్ఫూర్తినిస్తుంది. ఇక ప్రతిసారీ కొత్త క్యారెక్టర్ చేయాలని ఉండటం వల్లే గ్యాప్ వస్తోంది. ఓ పాత్ర చేసే ముందు ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుంటాను... కొత్తగా అనిపిస్తేనే చేస్తాను" అని తెలిపారు.

# పాతికేళ్ల యువకుడిగా...

## వందో సినిమాలో ఫ్యాన్స్‌కి ట్రీట్



సెంచరీ టచ్ చేయడమంటే ఆ మజా వేరు. ప్రస్తుతం నాగార్జున ఆ జోష్‌లోనే ఉన్నారు. నటుడిగా నూరవ సినిమా మైల్ స్టోన్‌ని టచ్ చేశారు నాగ్. కెరీర్‌లో అత్యంత కీలకమైన మలుపు కాబట్టి తన నూరవ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగార్జున హీరోగా ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు ఆర్ఏ కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 45 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ నేపథ్యంలో ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగార్జున ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో తాను 25 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు వివిధ దశల్లో, విభిన్న గెటప్స్‌లో కనిపించనున్నట్లు నాగార్జున ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పాతికేళ్ల యువకుడిగా కనిపించడానికి 'డీ--ఏజింగ్' టెక్నాలజీని ఉపయోగిస్తున్నారట. అభిమాన హీరో ఇలా తక్కువ వయసులో కనిపించడం అనేది ఫ్యాన్స్‌కి మంచి ట్రీట్‌లాంటిదని చె??పచ్చు. ఇక సాదా సీదా స్థాయి నుంచి కోటీశ్వరుడిగా ఎదిగే ఒక వ్యక్తి ప్రయాణం నేపథ్యంలో సాగే ఈ చిత్రకథ తండ్రీ--కూతుళ్ల మధ్య ఉండే సెంటిమెంట్ చుట్టూ తిరుగుతుందని కూడా నాగార్జున పేర్కొన్నారు. ఈ చిత్రంలో టబు, సుస్మితా భట్, విజయేంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'కింగ్ 100, కింగ్ 100 నాటౌట్, లాటరీ కింగ్' వంటి టైటిల్స్‌ని పరిశీలిస్తున్నారట. ఈ చిత్రాన్ని దసరాకి రిలీజ్ చేయాలనుకుంటున్నారని సమాచారం.

# వంద దేవుళ్లు సాంగ్.. విజయ్ ఆంటోనీ, స్వాసిక 'ఇది కలనో' సాంగ్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విజయ్ ఆంటోని. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ శశి డైరెక్షన్‌లో నటించిన చిత్రం బిచ్చగాడు. ఈ మూవీ బాక్సాఫీస్ ఏ రేంజ్‌లో షేక్ చేసిందో తెలిసిందే. తాజాగా ఈ ఇద్దరి కాంబోలో వస్తోన్న మూవీ 'వంద దేవుళ్లు'. ఈ చిత్రం నుంచి ఇది కలనో సాంగ్ విడుదల చేశారు. భాష్య శ్రీ రాసిన ఈ పాటను శిఖి శ్రీనివాసన్, శిరీష భాగవతుల వాయిస్ అందరినీ ఇంప్రెస్ చేసేలా సాగుతుంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. రైతు సమస్యల చుట్టూ తిరిగే బలమైన సామాజిక సందేశంతో వస్తోన్న ఈ మూవీలో స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా కూడా పనిచేస్తున్నాడు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని వేసవిగా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,